

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 319 | పేజీలు - 08 | వెల - 05/- | సోమవారం 16-11-2026

పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వండి!

- అంతర్రాష్ట్ర వివాదాల పరిష్కారానికి సహకరించాలి
- తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్రను ఒప్పించాలి
- రూ.5 వేల కోట్ల అదనపు నిధులు ఇవ్వాలి
- సమ్మక్కసాగర్‌కు నిరభ్యంతర పత్రం ఇప్పించాలి
- సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర నిధులు మంజూరు చేయాలి
- ఖేలో ఇండియా ప్రారంభోత్సవానికి ప్రధానికి ఆహ్వానం





ఢిల్లీ: తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు త్వరగా మంజూరు చేయడంతో పాటు అంతర్రాష్ట్ర వివాదాల పరిష్కారానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టుల పనులను వేగవంతం చేశామని, భూ నిర్వాసితులకు పరిహారం త్వరగా అందిస్తున్నామని ప్రధానికి వివరించారు. ప్రధాని అధికారిక నివాసంలో నరేంద్ర మోదీతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.

తుమ్మిడిహెట్టికి మహారాష్ట్రను ఒప్పించాలి


ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును +152 మీటర్ల వద్ద నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. ఇటీవల మహారాష్ట్ర ముఖ్యమంత్రి

మిగతా 2లో

అయ్యప్ప భక్తులకు శుభవార్త..

హైదరాబాద్, ఏపీ నుంచి ప్రత్యేక రైళ్లు

- తెలుగు రాష్ట్రాల నుంచి కొల్లాంకు ప్రత్యేక రైళ్లు
- చర్లపల్లి నుంచి నవంబర్ 20 నుంచి స్పెషల్ సర్వీసులు
- డిసెంబర్ నుంచి హైదరాబాద్ - కొల్లాం ప్రత్యేక రైలు
- మచిలీపట్నం నుంచి జనవరి వరకు కొల్లాం ఎక్స్‌ప్రెస్
- రైల్వే లేదా ఐఆర్‌సీటీసీ ద్వారా రిజర్వేషన్ సదుపాయం



శబరిమల అయ్యప్ప స్వామి మండల, మకరవిళక్కు పూజల సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో అయ్యప్ప భక్తులకు దక్షిణ మధ్య రైల్వే తీపి కబురు అందించింది. తెలుగు రాష్ట్రాల నుంచి కేరళలోని కొల్లాంకు భారీగా తరలివెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్, చర్లపల్లి, మచిలీపట్నం ప్రాంతాల నుంచి కొల్లాం వరకు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది.

చర్లపల్లి -- కొల్లాం ప్రత్యేక రైళ్లు (07180 / 07181)

చర్లపల్లి నుంచి కొల్లాం వెళ్లే ప్రత్యేక రైలు (నంబర్ 07180) నవంబర్ 20 నుంచి డిసెంబర్ 25 వరకు ప్రతి శుక్రవారం రాత్రి 11:45 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 7:55 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం -- చర్లపల్లి స్పెషల్ రైలు (నంబర్ 07181) నవంబర్ 22 నుంచి డిసెంబర్ 27 వరకు ప్రతి ఆదివారం ఉదయం 10:40 గంటలకు కొల్లాంలో బయలుదేరి, మరుసటి రోజు రాత్రి 7:00 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. ఈ రైలు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు మీదుగా ప్రయాణిస్తుంది.

మిగతాది 2లో



2

మీ పని మీరు చేసుకోండి, నా పని నేను చేసుకుంటా

- రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు వస్తున్న వార్తలను తోసిపుచ్చిన నితిన్ గడ్కరీ
- రిపైర్మెంట్ ప్రచారాన్ని అవాస్తవంగా పేర్కొన్న కేంద్ర మంత్రి
- తన వ్యాఖ్యలను మీడియా సందర్భం లేకుండా ప్రసారం చేసిందని వెల్లడి
- ట్రస్ట్ బాధ్యతల గురించే మాట్లాడానని స్పష్టీకరణ
- రాజకీయాలు లేదా మంత్రివర్గ మార్పులతో దీనికి సంబంధం లేదన్న గడ్కరీ కార్యాలయం

మురసు తుపానుతో ఏపీకి రూ.2,484 కోట్ల నష్టం..

కేంద్ర బృందంతో వర్చువల్‌గా సమావేశమైన సీఎం చంద్రబాబు

- రాష్ట్రానికి తక్షణ తుపాను సాయం అందించాలని విజ్ఞప్తి
- నాలుగు జిల్లాల్లోని 60 ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందం
- క్షేత్రస్థాయిలో నష్టం తీవ్రంగా ఉందని తెలిపిన కేంద్ర అధికారులు



మురసు తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తక్షణమే ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. రాష్ట్రంలో తుపాను నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర అంతర్ మంత్రిత్వ శాఖల బృందంతో ఆదివారం ఆయన వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం తాము క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించింది. వరుస తుపాన్లు, ఎల్ నినో ప్రభావం వల్ల రైతాంగంతో పాటు పలు కీలక రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని సీఎం చంద్రబాబు కేంద్ర బృందానికి తెలిపారు. తీర ప్రాంతంలో భవిష్యత్తులో తుపాన్లను తట్టుకునేలా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం తగిన ఆర్థిక సహకారం అందించాలని కోరారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వానికి త్వరగా సమగ్ర నివేదిక సమర్పించి, తక్షణ సాయం అందేలా చూడాలని సూచించారు.

మిగతాది 2లో

కాంగ్రెస్ బీజేపీ నేతల తీరుపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

- రాహుల్ బైక్ వెనుక మంత్రులు పరిగెత్తడంపై ఆగ్రహం
- తెలంగాణ పునాది ఆత్మగౌరవమన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- ప్రభుత్వ కార్యక్రమాల్లో రాహుల్ ప్రొటోకాల్‌పై బీఆర్ఎస్ ప్రశ్నలు
- ఫిట్‌గా ఉన్నందునే పరిగెత్తానన్న పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



తెలంగాణ రాష్ట్రం ఆత్మగౌరవం అనే ప్రాతిపదికన ఏర్పాటయిందని, అయితే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఈ విషయాన్ని ఎప్పటికీ అర్థం చేసుకోలేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొన్న కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల తీరుపై ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా తీవ్రంగా స్పందించారు. తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతలకు పదవుల తాలూకు హుందాతనం, గౌరవం తెలియకుండా పోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. గాంధీ కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి

మిగతాది 2లో

సీఎం చంద్రబాబుకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

సీఎం చంద్రబాబును ఆయన నివాసంలో కలిసిన ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

- కుమార్తె వైఎస్ అంజలి రెడ్డి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన షర్మిల
- కాబోయే దంపతులను ఆశీర్వదించాలని కోరినట్లు సోషల్ మీడియాలో పోస్ట్
- ఇప్పటికే పలువురు కీలక రాజకీయ ప్రముఖులను స్వయంగా ఆహ్వానించిన షర్మిల



2

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్వయంగా కలిశారు. తన కుమార్తె వైఎస్ అంజలి రెడ్డి వివాహ మహోత్సవానికి హాజరుకావాల్సిందిగా కోరుతూ ఆయనకు వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. చంద్రబాబు నివాసానికి వెళ్లిన ఆమె, పెళ్లి కార్డును అందించి నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా తన కుమార్తె అంజలి రెడ్డి, కాబోయే అల్లుడు సోమల రఘురామ్ రెడ్డిల వివాహానికి సంబంధించిన వివరాలను చంద్రబాబుకు షర్మిల వివరించారు. పెళ్లికి తప్పనిసరిగా విచ్చేయాలని ఆమె కోరారు.

స్టార్‌షిప్ ఫ్లైట్ టెస్ట్--15 విజయవంతం

- స్టార్‌షిప్ ఫ్లైట్ టెస్ట్ 15 ప్రయోగాన్ని విజయవంతంగా పూర్తి చేసిన స్పేస్‌ఎక్స్
- మెకాజిల్లా చేతులతో స్టార్‌షిప్ అప్పర్ స్టేజ్‌ను ఒడిసిపట్టిన వైనం
- స్పేస్‌ఎక్స్ అద్భుత విజయంపై గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ప్రశంసలు
- ఇది సైన్స్ ఫిక్షన్ మూవీలా ఉందంటూ ఎక్స్‌లో పిచాయ్ పోస్ట్
- చంద్రుడి వైపు మరో కీలక అడుగు వేసినట్లేనన్న నాసా చీఫ్ జారెడ్ ఐజాక్‌మ్యాన్



2

Image (L) instagrammed by Sundar Pichai, (R) tweeted by @SpaceX

పంచాయతీ ఎన్నికల సందడి..

నేటి నుంచి తొలి దశ నామినేషన్లు

- ఏపీలో మొదలైన గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ
- తొలి దశలో అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఎన్నికలు
- నేటి నుంచి 17వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ
- నవంబరు 26న పోలింగ్, అదే రోజు ఫలితాలు
- భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేసిన పోలీసులు



ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, తొలి విడత ఎన్నికల ప్రక్రియలో భాగంగా నేటి (నవంబర్ 15) నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. మొదటి దశలో అనంతపురం, కర్నూలు జిల్లాల్లోని పలు మండలాల్లో ఎన్నికలు జరగనుండగా, ఇందుకు సంబంధించి జిల్లా యంత్రాంగాలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి.నుండగా, ఇందుకు సంబంధించి జిల్లా యంత్రాంగాలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. తొలి విడతలో భాగంగా అనంతపురం జిల్లాలోని కల్యాణదుర్గం,

మిగతాది 2లో

పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వండి

సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.

తుమ్మిడిహెట్టికి మహారాష్ట్రను ఒప్పించాలి

ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును +152 మీటర్ల వద్ద నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. ఇటీవల మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో తాను సమావేశమైన విషయాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు.

మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే ప్రాంతాలకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. తెలంగాణ సాగునీటి అవసరాల దృష్ట్యా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు మహారాష్ట్రను ఒప్పించాలని కోరారు. ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణలోని వెనుకబడిన, గిరిజన ప్రాంతాలకు సాగు, తాగునీటి అవసరాల కోసం గురుత్వాకర్షణ ఆధారంగా నీటిని వినియోగించుకునే అవకాశం ఉంటుందని వివరించారు.

పెండింగ్ అనుమతులు త్వరగా మంజూరు చేయాలి

డాక్టర్ ఎస్. జైపాల్‌రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థసాధక ప్రాజెక్టు, డిండి ఎత్తిపోతల పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం భారీగా వ్యయం చేసినప్పటికీ పర్యావరణ, ఇతర చట్టబద్ధమైన అనుమతులు పెండింగ్‌లో ఉండటంతో తాగునీటి ప్రయోజనాలు అందడం లేదని సీఎం తెలిపారు.

పర్యావరణ అనుమతుల విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఎలాంటి జాప్యం లేకుండా పర్యావరణ, ఇతర అనుమతులు మంజూరయ్యేలా చూడాలని ప్రధానిని కోరారు.

రూ.5 వేల కోట్ల అదనపు నిధులు ఇవ్వాలి

రాష్ట్రాల మూలధన పెట్టుబడులకు ప్రత్యేక సహాయం పథకం కింద తెలంగాణకు అదనంగా రూ.5,000 కోట్లు మంజూరు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 70 నుంచి 90 శాతం వరకు పూర్తయిన ప్రాజెక్టులకు ఈ నిధులను వినియోగిస్తామని తెలిపారు.

ఈ ఆర్థిక సంవత్సరంలోనే నిధులు మంజూరు చేస్తే కొత్త ఆయకట్టుతో పాటు స్థిరీకరించిన ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు వీలవుతుందని చెప్పారు. తద్వారా రైతుల ఆదాయం, గ్రామీణ ఉపాధి అవకాశాలు, ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుతాయని వివరించారు.

సమ్మక్కసాగర్‌కు నిరభ్యంతర పత్రం ఇప్పించాలి

సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను ఇప్పటికే కేంద్ర జల సంఘానికి సమర్పించినట్లు సీఎం ప్రధానికి తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల ఛత్తీస్‌గఢ్‌లో ముంపునకు గురయ్యే భూములు, గ్రామాల వివరాలను అంచనా వేసేందుకు పూర్తి స్థాయి నీటిమట్టం, వెనుకజలాల స్థాయి గుర్తింపుతో కూడిన సమగ్ర సర్వే కోసం రూ.9.88 కోట్లు చెల్లించినట్లు వివరించారు.

ఛత్తీస్‌గఢ్‌కు భూ పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఆ రాష్ట్రం నుంచి నిరభ్యంతర పత్రం త్వరగా జారీ అయ్యేలా చూడాలని ప్రధానిని కోరారు.

ప్రధానమంత్రి కృషి సించాయి యోజన కింద సమగ్ర సమ్మక్కసాగర్--సీతారామ ఎత్తిపోతల పథకానికి రూ.5,183 కోట్లు, మోడికుంటవాగుకు రూ.392 కోట్లు, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.171 కోట్లు, చనాకా--కొరాటా బ్యారేజీకి రూ.103 కోట్లు మంజూరు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

ఖేలో ఇండియా ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానం

హైదరాబాద్‌లో డిసెంబరులో నిర్వహించనున్న 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026' ప్రారంభ, ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ప్రధాని నరేంద్ర మోదీని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను అందజేయడంతో పాటు క్రీడల లోగో, చిహ్నాల గురించి వివరించారు.

డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు జరిగే ఖేలో ఇండియా యూత్ గేమ్స్ భవిష్యత్తులో ఆసియా క్రీడలు, ఒలింపిక్స్ వంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు యువ క్రీడాకారులకు చక్కని వేదికగా నిలుస్తాయని సీఎం తెలిపారు.

2002లో జాతీయ క్రీడలు, 2007లో ప్రపంచ మిలిటరీ క్రీడలను తెలంగాణ విజయవంతంగా నిర్వహించిన చరిత్రను ఈ సందర్భంగా ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు.

మురసు తుపానుతో ఏపీకి రూ.2,484 కోట్ల నష్టం..

, తక్షణ సాయం అందేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర బృందం పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించింది. ఆకస్మిక వరదల కారణంగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్ స్తంభాలు భారీగా దెబ్బతిన్నాయని తెలిపింది. అయితే, ప్రభుత్వం ముందస్తుగా కాలువలు, వాగుల్లో పూడికతీత పనులు చేపట్టడం వల్ల నష్టం తీవ్రత చాలావరకు తగ్గిందని పేర్కొంది. అర్నబ్ తుపానుతో పోలిస్తే మురసు తీవ్రత వల్ల తూర్పుగోదావరి జిల్లాలో 80 శాతం, ఏలూరు జిల్లాలో 90 శాతం వరకు వరి పంట దెబ్బతిన్నట్లు తెలిపింది.

మామిడి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలకు భారీ నష్టం వాటిల్లిందని వివరించింది. పత్తి రైతులకు బీమా ప్రీమియం ఎక్కువగా ఉండటం వల్ల చాలామంది బీమా చేసుకోలేకపోయారని, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు అధిక పరిహారం ఇచ్చేలా చూడాలని సూచించింది. బాధితులకు నెల రోజుల్లో మూడుసార్లు రేషన్ పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు, గిరిజనులకు ప్రత్యేక సాయం అందించే అంశాలను ప్రభుత్వం పరిశీలించాలని పేర్కొంది.

చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని బృందం రెండుగా విడిపోయి బాపట్ల, పల్నాడు, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల్లోని సుమారు 60 ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేసింది. చీరాల, బాపట్ల, పర్చూరు, చిలకలూరిపేట, సూరప్పగూడెం, నిడమర్రు తదితర ప్రాంతాల్లో పంట పొలాలు, కాలువలు, రోడ్లు, విద్యుత్ వ్యవస్థ, మత్స్యకారుల బోట్ల నష్టాన్ని నేరుగా పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడింది.

రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక అంచనాల ప్రకారం మురసు తుపాను వల్ల రాష్ట్రంలో రూ.2,484 కోట్ల మేర ఆస్తి, పంట నష్టం జరిగింది. ఇందులో 1,385 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతినడంతో రూ.888 కోట్ల నష్టం వాటిల్లింది. వ్యవసాయ రంగంలో 1,43,617 హెక్టార్లలో పంటలు పాడైపోయి, 1,86,063 మంది రైతులకు రూ.875 కోట్ల మేర నష్టం సంభవించింది.

ఉద్యాన రంగంలో 6,756 హెక్టార్లలో పంటలు దెబ్బతిని రూ.337 కోట్ల నష్టం వాటిల్లింది. విద్యుత్ రంగంలో 10,192 హెచ్‌టీ (11 కేవీ) స్తంభాలు, 6,442 ఎల్‌టీ స్తంభాలు, 1,448 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 3,859 ఇళ్లు ధ్వంసమయ్యాయి. సహాయక చర్యల కోసం ఇప్పటికే రూ.37 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం కేంద్ర బృందానికి సమర్పించిన నివేదికలో స్పష్టం చేసింది.

అయ్యప్ప భక్తులకు శుభవార్త.. హైదరాబాద్, ఏపీ నుంచి ప్రత్యేక రైళ్లు

ఈ రైలు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు మీదుగా ప్రయాణిస్తుంది. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని పెరంబూర్, అరక్కోణం, కాట్పాడి, జోలార్‌పేటై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూర్, పాలక్కాడ్, త్రిసూర్, అలువా, ఎర్నాకుళం టౌన్, కొట్టాయం, చంగనస్సేరి, తిరువల్ల, చెంగన్నూర్, మావేలికర, కాయంకుళం, కరుణాగపల్లి, శాస్తాంకోట తదితర కీలక స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది.

హైదరాబాద్ -- కొల్లాం ప్రత్యేక రైళ్లు (07193 / 07194)

హైదరాబాద్ నుంచి కొల్లాం వెళ్లే ప్రత్యేక రైలు (నంబర్ 07193) డిసెంబర్ 5 నుంచి డిసెంబర్ 26 వరకు ప్రతి శనివారం రాత్రి 11:10 గంటలకు బయలుదేరి, సోమవారం ఉదయం 7:15 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం -- హైదరాబాద్ ప్రత్యేక రైలు (నంబర్ 07194) డిసెంబర్ 7 నుంచి డిసెంబర్ 28 వరకు ప్రతి సోమవారం ఉదయం 10:55 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు సాయంత్రం 6:30 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది.ఈ సర్వీసు సికింద్రాబాద్, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు స్టేషన్ల మీదుగా సాగుతుంది. అలాగే పెరంబూర్, అరక్కోణం, కాట్పాడి, జోలార్‌పేటై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూర్, పాలక్కాడ్, త్రిసూర్, అలువా, ఎర్నాకుళం టౌన్, కొట్టాయం, చంగనస్సేరి, తిరువల్ల, చెంగన్నూర్, మావేలికర, కాయంకుళం స్టేషన్లలో హాల్ట్ కల్పించారు.

మచిలీపట్నం -- కొల్లాం ప్రత్యేక రైళ్లు (08539 / 08540)

ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రయాణించే భక్తుల కోసం మచిలీపట్నం -- కొల్లాం మధ్య మరో ప్రత్యేక రైలును అందుబాటులోకి తెచ్చారు. రైలు నంబర్ 08539 నవంబర్ 22 నుంచి జనవరి 24 వరకు ప్రతి ఆదివారం ఉదయం 9:20 గంటలకు మచిలీపట్నంలో బయలుదేరి, మరుసటి రోజు రాత్రి 9:30 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 08540 నవంబర్ 24 నుంచి జనవరి 26 వరకు ప్రతి మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు కొల్లాంలో బయలుదేరుతుంది. ఈ రైలు విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు మీదుగా కొల్లాం చేరుకుంటుంది.

శబరిమల యాత్రకు సిద్ధమవుతున్న భక్తులు ఈ ప్రత్యేక రైలు సర్వీసులను వినియోగించుకోవాలని రైల్వే వర్గాలు సూచించాయి. ప్రత్యేక రైళ్ల సమయాలు, సర్వీసుల నిర్వహణలో మార్పులు ఉండే అవకాశం ఉన్నందున, ప్రయాణికులు అధికారిక సమాచారం, టికెట్ బుకింగ్, బెర్తుల లభ్యత కోసం ఇండియన్ రైల్వేస్ లేదా ఐఆర్‌సీటీసీ (×=జుజ) వెబ్‌సైట్, యాప్‌ను పరిశీలించాలని అధికారులు స్పష్టం చేశారు.

మీ పని మీరు చేసుకోండి, నా పని నేను చేసుకుంటా

తాను క్రియాశీల రాజకీయాల నుంచి వైదొలగబోతున్నట్లు వస్తున్న వార్తలను కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీవ్రంగా ఖండించారు. ఆ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, అవి పూర్తిగా అవాస్తవాలని స్పష్టం చేశారు. తాను ఒక సందర్భంలో చేసిన వ్యాఖ్యలను ప్రసార మాధ్యమాలు వక్రీకరించి చూపించాయని ఆయన అసహనం వ్యక్తం చేశారు.

నాగపూర్‌లో 17వ అగ్రోవిజన్ వ్యవసాయ ప్రదర్శన సన్నాహక సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడిన ఆయన, ఈ ప్రచారంపై వ్యంగ్యంగా స్పందించారు. "వయసు పైబడుతున్న కొద్దీ నవతరాన్ని ముందుకు తీసుకురావాలని అనడం సహజం. అయితే దాన్ని పట్టుకుని గడ్కరీ రిటైర్ కాబోతున్నారని మీరే తప్పుడు కథనాలు రాస్తున్నారు. మీరు మీ పని చేసుకుంటూ వెళ్లండి.. నేను నా పని నేను చేసుకుంటూ పోతాను" అని మీడియా ప్రతినిధులతో పేర్కొన్నారు. ఈ వివాదానికి దారితీసిన నేపథ్యాన్ని పరిశీలిస్తే.. ఇటీవల నాగపూర్ జిల్లా కాటోల్‌లో లక్ష్మణ్‌రావ్ మాన్కర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గడ్కరీ పాల్గొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఈ ట్రస్ట్ దాదాపు 40,000 మంది విద్యార్థులకు, 1,600 మంది ఉపాధ్యాయులతో ఏకల్ విద్యాలయాలను నడుపుతోంది. ఆ సభలో ఆయన మాట్లాడుతూ.. తాను గత 30 ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉన్నానని, కొవిడ్ అనంతర పరిస్థితుల్లో మునుపటిలా అధిక శ్రమతో పనిచేయలేకపోతున్నానని వ్యాఖ్యానించారు. అందువల్ల తదుపరి తరం యువతకు ట్రస్ట్ బాధ్యతలను అప్పగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అయితే, ఆయన వ్యాఖ్యలను అన్వయిస్తూ కేంద్ర మంత్రివర్గంలో మార్పులు జరగనున్నాయనే ప్రచారంతో ముడిపెట్టి, గడ్కరీ మంత్రి పదవికి లేదా క్రియాశీల రాజకీయాలకు స్వస్తి పలకబోతున్నారంటూ సోషల్ మీడియా, పలు వార్తా సంస్థల్లో ప్రచారం జరిగింది. దీనిపై మరోసారి క్లారిటీ ఇచ్చిన గడ్కరీ, ఆ ప్రకటన కేవలం లక్ష్మణ్‌రావ్ మాన్కర్ ట్రస్ట్ భవిష్యత్తు, నిర్వహణ కోసమే ఉద్దేశించినదని తేల్చిచెప్పారు. ఒక తరం నుంచి మరో తరానికి అనుభవాన్ని, మార్గదర్శకత్వాన్ని అందించడం

సీఎం చంద్రబాబుకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

(మొదటి పేజీ తరువాయి)

సీఎం చంద్రబాబును కలిసిన అనంతరం వైఎస్ షర్మిల ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. చంద్రబాబుకు వెడ్డింగ్ కార్డు అందజేస్తున్న ఫొటోను పోస్ట్ చేస్తూ.. "ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని తన నివాసంలో కలిసి నా కుమార్తె వైఎస్ అంజలి రెడ్డి - సోమల రఘురామ్ రెడ్డి ల వివాహ మహోత్సవానికి విచ్చేసి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ వివాహ ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది" అని పేర్కొన్నారు. కుమార్తె వివాహాన్ని ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్న వైఎస్ షర్మిల.. రాజకీయాలకు అతీతంగా పలువురు ప్రముఖులను స్వయంగా కలిసి ఆహ్వానిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డితో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖులకు ఆమె వివాహ ఆహ్వాన పత్రికలను అందజేశారు. తాజాగా ఏపీ సీఎం చంద్రబాబును కలిసి ఆహ్వానించడం ప్రాధాన్యత సంతరించుకుంది. షర్మిల కుమార్తె వివాహం నవంబరు 25న జరగనుండగా, డిసెంబరు 5న రిసెప్షన్ నిర్వహించనున్నారు.

పంచాయతీ ఎన్నికల సందడి..

(మొదటి పేజీ తరువాయి)

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. తొలి విడతలో భాగంగా అనంతపురం జిల్లాలోని కల్యాణదుర్గం, అనంతపురం రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 13 మండలాల్లోనూ, కర్నూలు జిల్లాలోని ఆదోని, పత్తికొండ డివిజన్ల పరిధిలోని 8 మండలాల్లోనూ ఎన్నికలు నిర్వహించనున్నారు. అభ్యర్థులు నవంబర్ 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. 18న నామినేషన్ల పరిశీలన చేపట్టనుండగా, 21వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణకు గడువు ఉంటుంది. అనంతరం అదే రోజు అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. నవంబర్ 26న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. పోలింగ్ ముగిసిన వెంటనే మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి, అదే రోజు ఫలితాలను వెల్లడిస్తారు. అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియను కూడా పూర్తి చేస్తారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. నామినేషన్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేశారు. నామినేషన్ దాఖలు చేసేందుకు అభ్యర్థితో పాటు మరో ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ర్యాలీలు, ఊరేగింపులపై ఆంక్షలు విధించామని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ం

కాంగ్రెస్ బీజేపీ నేతల తీరుపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతలకు పదవుల తాలూకు హుందాతనం, గౌరవం తెలియకుండా పోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. గాంధీ కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక బాడీగార్డులా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు సైతం రాహుల్ గాంధీ నడుపుతున్న బైక్ వెనుక నౌకర్ల మాదిరిగా పరుగులు తీస్తున్నారని ఎద్దేవా చేశారు. శనివారం నాడు గిగ్ వర్కర్లతో కలిసి రాహుల్ గాంధీ నిర్వహించిన బైక్ ర్యాలీ దృశ్యాలను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో బీజేపీ రాష్ట్ర నాయకత్వాన్ని కూడా కేటీఆర్ తప్పుపట్టారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గతంలో అమిత్ షా కాళ్లకు మొక్కడం, ఆయన చెప్పులు మోయడం వంటి చర్యలను గుర్తుచేస్తూ, ఇది అత్యంత సిగ్గుచేటైన, అనుచితమైన ప్రవర్తన అని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఈ రెండు జాతీయ పార్టీలు ఏనాడూ గౌరవించలేవని ఆయన స్పష్టం చేశారు. కాగా, రాహుల్ గాంధీ బైక్ వెనుక తాను పరిగెత్తడంపై టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టత ఇచ్చారు. తాను కూడా బైక్‌పైనే వెళుతున్న క్రమంలో వాహనం స్కిడ్ అయ్యిందని, రాహుల్ గాంధీ తనను గమనించి పక్కకు పిలిచారని తెలిపారు. తాను శారీరకంగా ఫిట్‌గా ఉన్నందునే పక్కనే పరిగెత్తుకుంటూ వెళ్లానని, రాహుల్ గాంధీ వెంట అలా పరిగెత్తడం తన అదృష్టంగా భావిస్తున్నానని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మరోవైపు, అధికారిక ప్రభుత్వ కార్యక్రమాల్లో రాహుల్ గాంధీ పాల్గొనడంపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని నీతులు చెబితే సరిపోదని, ముందుగా రాజ్యాంగ విలువలను గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికింది. ఏ హోదాలో, ఏ ప్రొటోకాల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రారంభిస్తున్నారని ప్రశ్నించింది. రాహుల్ గాంధీ శనివారం గిగ్ వర్కర్ల సంక్షేమ ప్యాకేజీని ప్రకటించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'భారత్ సమ్మిట్' ముగింపు సభలో ప్రసంగించిన నేపథ్యంలో బీఆర్ఎస్ ఈ ప్రశ్నలను సంధించింది.

స్టార్‌షిప్ ఫ్లైట్ టెస్ట్--15 విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

అంతరిక్ష ప్రయోగాల చరిత్రలో సరికొత్త మైలురాయిని నమోదు చేసిన ప్రైవేట్ స్పేస్ సంస్థ స్పేస్‌ఎక్స్‌పై గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ప్రశంసల జల్లు కురిపించారు. స్టార్‌షిప్ ఫ్లైట్ టెస్ట్ 15 ప్రయోగంలో భాగంగా, రాకెట్ అప్పర్ స్టేజ్‌ను లాంచ్ టవర్‌కు అమర్చిన మెకానికల్ ఆర్మ్ ("మెకాజిల్లా") విజయవంతంగా ఒడిసిపట్టడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ అద్భుత ఘట్టంపై సుందర్ పిచాయ్ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ.. "స్టార్‌షిప్‌ను క్యాచ్ చేసినందుకు స్పేస్‌ఎక్స్‌కు హృదయపూర్వక అభినందనలు. దీన్ని చూస్తుంటే ఇంకా సైన్స్ ఫిక్షన్ సినిమాలానే అనిపిస్తోంది. ఈ దృశ్యాన్ని ప్రత్యక్షంగా వీక్షించడం ఎంతో అద్భుతమైన అనుభూతిని ఇచ్చింది. ముందుకు సాగండి!" అంటూ పోస్ట్ చేశారు. పిచాయ్ చేసిన ఈ అభినందన పోస్ట్‌కు స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ "థ్యాంక్స్" అంటూ హార్ట్ ఎమోజీతో స్పందించారు. టెక్సాస్‌లోని స్టార్‌బేస్ ప్రయోగ వేదిక నుంచి నవంబర్ 14న నింగిలోకి దూసుకెళ్లిన స్టార్‌షిప్, నిర్దిష్ట కక్ష్యలోకి చేరుకుని 26 స్టార్‌లింక్ ఎ3 ఉపగ్రహాలను విజయవంతంగా మోహరించింది. అనంతరం అంతరిక్షంలో దాదాపు 22.5 గంటల పాటు గడిపి, భూమి చుట్టూ 14 సార్లు పరిభ్రమించింది. ఆ తర్వాత భూ వాతావరణంలోకి తిరిగి ప్రవేశించిన
స్టార్‌షిప్, తన మూడు ర్యాప్టర్ ఇంజిన్ల సాయంతో వేగాన్ని నియంత్రించుకుంటూ నిలువుగా కిందికి దిగింది. లాంచ్ ప్యాడ్ వద్ద ఉన్న మెకాజిల్లా టవర్ చేతులు దానిని క్షేమంగా ఒడిసిపట్టాయి. అంతరిక్ష కక్ష్యకు వెళ్లి వచ్చిన అప్పర్ స్టేజ్ రాకెట్‌ను ప్రయోగ వేదిక వద్దే ఈ తరహాలో ఒడిసిపట్టడం ప్రపంచంలో ఇదే తొలిసారి. అయితే, ఈ ప్రయోగంలో ఉపయోగించిన సూపర్ హెవీ బూస్టర్‌లో స్వల్ప సాంకేతిక లోపం ఎదురైంది. తగినంత ఇంధనం లేకపోవడం వల్ల బూస్ట్‌బ్యాక్ బర్న్ ప్రక్రియ ముందుగానే ముగిసింది. దాంతో గైడెన్స్ సిస్టమ్ దాని తిరుగు ప్రయాణాన్ని రద్దు చేసి, గల్ఫ్ సముద్ర ప్రాంతం వైపు మళ్లించింది. భద్రతా ప్రమాణాల దృష్ట్యా అనంతరం ఫ్లైట్ టెర్మినేషన్ సిస్టమ్‌ను యాక్టివేట్ చేశారు. స్పేస్‌ఎక్స్ సాధించిన
ఈ విజయాన్ని నాసా అడ్మినిస్ట్రేటర్ జారెడ్ ఐజాక్‌మ్యాన్ సైతం కొనియాడారు. ఈ ఘనతను ఆయన "మాయాజాలం"గా అభివర్ణిస్తూ, మానవాళి మళ్లీ చంద్రుడిపై అడుగుపెట్టే దిశగా పడిన మరో కీలక ముందడుగు అని పేర్కొన్నారు. ప్రయోగించిన రాకెట్లను అత్యంత వేగంగా మళ్లీ ఉపయోగించుకునే (ఝజూఅఽ =వబఝఎఅశ్రీఱ్ఱఎ) ప్రక్రియలో ఈ విజయం విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. ఇది భవిష్యత్తులో అంతరిక్ష ప్రయోగాల వ్యయాన్ని గణనీయంగా తగ్గించడంతో పాటు, రాకెట్ ప్రయోగాల సంఖ్యను భారీగా పెంచేందుకు తోడ్పడుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

అక్కలరెడ్డిపల్లి సర్పంచ్ అభ్యర్థిగా గంటేన రమాదేవి..

టీడీపీకి మద్దతుగా ఓటు వేయాలని విజ్ఞప్తి

పోరుమామిళ్ల నవంబర్ 15 (పల్లె వెలుగు):పోరుమామిళ్ల మండలం అక్కలరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో అక్కలరెడ్డిపల్లి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గంటేన రమాదేవి పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమెకు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగేందుకు తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపి, సైకిల్ గుర్తుకు ఓటు వేసి గంటేన రమాదేవిని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మన ఓటు మన అభివృద్ధి కోసం.. మన గ్రామ ప్రగతి కోసం అంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.



సమ్మాతగేరి సర్పంచ్ అభ్యర్థిగా గాదిలింగ నామినేషన్.

గ్రామ అభివృద్ధే లక్ష్యం.. మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా.

ఆదోని (పల్లె వెలుగు): వడగుంద మండలం సమ్మాతగేరి గ్రామ పంచాయతీ సర్పంచ్



పదవికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా గాదిలింగ నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా కుమారస్వామి, సీనియర్ న్యాయవాది బైటింటి లక్ష్మీకాంత్ పాల్గొని గాదిలింగకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాదిలింగ మాట్లాడుతూ.. సమ్మాతగేరి గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామంలో నెలకొన్న తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో సమ్మాతగేరిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నామినేషన్ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే పనిష్మెంట ?

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా కేంద్రంలో డిఈఓ కార్యాలయంలో డీఈఓ ను ప్రశ్నిస్తే పనిష్మెంట్ అనే విధముగా డీఈఓ ను కలవడానికి వెళ్లిన జర్నలిస్టులను



గంటల కొద్ది బయట బయట ఇస్తానన్నాడని విమర్శలు వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే డిఇఓ కార్యాలయానికి రాజముద్రలేని అడ్వాటైజ్మెంట్ బోర్డు మరియు మూలనపడ్డ వాటర్ ఫిల్టర్ గురించి జర్నలిస్ట్ అడగగా సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తూ, ఈరోజు డీఈఓ కార్యాలయానికి వెళ్ళిన జర్నలిస్టును లోపలికి రావడానికి అనుమతించకుండా ఏదో ఒక సాగుతో గంట అయినా లోపలికి అనుమతించకుండా బయట బైఠాయించాడని ఆలస్యముగా వెలుగులోకి వచ్చింది. డీఈఓ కార్యాలయంలో అధికారులు ఏం చేసినా జర్నలిస్టులు చూస్తూ ఊరుకుంటాలే తప్పును ప్రశ్నిస్తే పనిష్మెంట్ కింద జర్నలిస్టులను బయట బయట ఇంచి డిఇఓ ఇబ్బందులు గురి చేస్తున్నాడని వెలుగులకు వచ్చింది. ఏదేమైనా జిల్లా అధికారుల స్పందించి ప్రశ్నిస్తే పనిష్మెంట్ ఇచ్చిన విధముగా జర్నలిస్టును చులకనగా చూసిన డిఇఓపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

శ్రీ చౌడేశ్వరి దేవస్థానానికి విరాళం



బనగానపల్లె , నవంబర్ 15, పల్లెవెలుగు మండలంలోని నందవరంశ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి కోవెలకుంట్ల కు చెందిన రాయసం చాయాపతిరావు, ఆయన సతీమణి జాహ్నవి దేవి, వారి కుమారుడు నాగ సాయి ప్రమోద్ ,వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 25,000/- రూ" చందాను ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి ల సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు ఆదివారం అందచేశారు.

నంద్యాల ఐఎంఏ సేవలు ప్రశంసనీయం:

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు.

-నంద్యాల ఐఎంఏ నూతన అధ్యక్షులు గా డాక్టర్ పనిల్ కుమార్ ప్రమాణ స్వీకారం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఐఎంఏ రాష్ట్ర





అధ్యక్షులు డాక్టర్ బాలరాజు అధికార పర్యటన, నంద్యాల ఐఎంఏ నూతన అధ్యక్షులుగా డాక్టర్ పనిల్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.

నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజుతో పాటు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ బాల మద్దయ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.

ఐఎంఏ నంద్యాల నూతన అధ్యక్షులుగా డాక్టర్ పనిల్ కుమార్ తో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా డాక్టర్ బాలరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ లో 24 వేల మంది వైద్యులు సభ్యులుగా ఉన్నారని, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ఐఎంఏ సభ్యులు సేవలు అందిస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 100 బ్రాంచీలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. నంద్యాల ఐఎంఏ రాష్ట్రంలోనే సేవా కార్యక్రమాలలో ప్రథమ స్థానంలో ఉందని ప్రశంసించారు. ప్రభుత్వ వైద్యుల సమస్యలను, ప్రైవేట్ ఆస్పత్రుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం వివిధ సందర్భాల్లో అందజేశామని గుర్తు చేశారు.

ఐఎంఏ నంద్యాల నూతన అధ్యక్షులు డాక్టర్ పనిల్ కుమార్ మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ ద్వారా ప్రజా ఆరోగ్య అవగాహన సదస్సులు, వైద్య శిబిరాలు తరచూ నిర్వహిస్తామని అన్నారు.


డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గత సంవత్సరం డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన అనేక కార్యక్రమాలు నిర్వహించారని ప్రశంసించారు. వైద్యులు వైద్యం అందించడంలో నిర్ణీత ప్రమాణాలు పాటించాలని కోరుతూ, వైద్యులకు, రోగులకు మధ్య సరైన అవగాహనతో కూడిన సత్సంబంధాలు ఉండాలని అన్నారు.

ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు, రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ,డాక్టర్ బాల మద్దయ్య,రాష్ట్ర ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాష్ చంద్రబోస్, మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాయి ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏవి సుబ్బారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు గా గత సంవత్సరం పని చేసిన డాక్టర్ శ్రీనివాసరావులను ఐఎంఏ నంద్యాల సభ్యులు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాష్ చంద్రబోస్, నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ మహమ్మద్ రఫీ, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ బాల మద్దయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాయి ప్రసాద్,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ విజయభాస్కర రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ లక్ష్మీ సౌజన్య,డాక్టర్ వసుధ, డాక్టర్ హరిత, డాక్టర్ లలిత, డాక్టర్ సునీత లతోపాటు అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రంలో ఆదిత్య రెడ్డి గారు అడుగులు.. షేక్ అర్షియా గెలుపే లక్ష్యంగా

పోరుమామిళ్ల నవంబర్ 15 (పల్లె వెలుగు):పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీ



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి షేక్ అర్షియా గారి విజయమే లక్ష్యంగా నియోజకవర్గ ఎన్నికల రథసారథి, యువ నాయకుడు దేవసాని ఆదిత్య రెడ్డి గారి సారథ్యంలో రెండో రోజు ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా గాంధీ బొమ్మ సెంటర్ నుంచి మాయాబజార్ వీధి, ఉద్దికట్ట వీధుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఓటు వేసి షేక్ అర్షియా గారిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆదిత్య రెడ్డి గారు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పోరుమామిళ్లలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తుచేశారు. మరోసారి షేక్ అర్షియా గారిని సర్పంచ్‌గా గెలిపిస్తే పోరుమామిళ్లలో ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలను పరిష్కరించి, మున్సిపాలిటీ స్థాయిలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ పోరుమామిళ్లను మరింత అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజల ఆశీస్సులు, పార్టీ శ్రేణుల ఐక్యతతో పోరుమామిళ్ల అభివృద్ధికి నూతన బాటలు వేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సీఎం భాష రాష్ట్ర మరియు జిల్లా మరియు మండల అనుబంధ విభాగాల నాయకులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,రాజీవ్ భాష, రాళ్లపల్లి నరసింహులు, తులసి సురేష్,ఇషాక్, షేక్ మస్తాన్ ,హుస్సేన్ పీరా, సుబ్బారావు, రామయ్య, మహబూబ్ బాషా, రామయ్య, బ్రహ్మయ్య,సద్దాం, దాదాభాష, చాపాటి సాయి నారాయణ రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద హరివణం సర్పంచ్ అభ్యర్థిగా బీపీ అయ్యమ్మ నామినేషన్.

● కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి. ● గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు తెస్తాం: మాన్వి దేవేంద్రప్ప

ఆదోని (పల్లె వెలుగు): రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆదోని మండలం-2 పరిధిలోని మేజర్ పంచాయతీ పెద్ద హరివణం గ్రామంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి తరఫున సర్పంచ్ అభ్యర్థిగా బీపీ అయ్యమ్మ నామినేషన్ దాఖలు చేశారు. ఏపీ స్టేట్ కురుబ-కురుమ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ఆమెను కూటమి అభ్యర్థిగా బలపరుస్తూ నామినేషన్ వేయించారు.

ఈ సందర్భంగా మాన్వి దేవేంద్రప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పెద్ద హరివణం గ్రామంలో ఇప్పటికే కూటమి ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల విలువైన అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు.

బీపీ అయ్యమ్మను సర్పంచ్‌గా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి మరింతగా మద్దతుగా జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు బీపీ



సహకరిస్తామని, అదనపు నిధులు తీసుకొచ్చి పెద్ద హరివణం గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని దేవేంద్రప్ప హామీ ఇచ్చారు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

కూటమి సర్పంచ్ అభ్యర్థి బీపీ అయ్యమ్మకు బసవరాజు, ఎంపీటీసీ రాజమ్మ, సిరివారు కొట్టకల్ నాగప్ప, బీపీ గాదిలింగ, బీపీ శివన్న, బోయ లింగన్న, హెచ్. నందీశ్, జాల్వాడి ఆదెప్ప, బీపీ అయ్యన్న తదితరులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాజులపల్లెలో తాగునీటి పైపులు లీకేజ్...

పాచిపట్టిన తాగునీటి బోర్.. రోగాలు ప్రభలుతాయని ప్రజల ఆందోళన

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం నీరు కలుషితమై రోగాల బారిన పడతామని స్థానికులను ఆగ్రహానికి గురిచేస్తోంది. పైపులైను





గాజులపల్లె గ్రామంలోని 4,5 వార్డులలో తాగునీటి పైపులు లీకేజీతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. తాగునీటి బోరుకు పాచి పట్టి లీకేజీ వద్ద పునరుద్ధరణ గురించి ఎవరూ పట్టించుకోవ డం లేదని గ్రామస్థులు వాపోతున్నారు.లీకేజీల పక్కనే డ్రైనేజీ కాలువలతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పైపుల లీకేజీతో ఇలా పాచిపట్టి ఉంటే రోగాల భారిన పడే అవకాశం ఉందంటున్నారు.గత కొన్ని నెలల నుంచి లీకేజీలు ఉన్నాయని పంచాయతీ కార్యదర్శికి చెప్పిన స్పందించడం లేదన్నారు.తాగునీరు వృథాగా అవుతున్నా పట్టించుకునే వారు కనిపించకపోవడం లికేజ్ తో ఎల్లప్పుడూ నీరు పోతున్న అధికారులు ఎవరు పట్టించుకోవటం లేదని తెలిపారు. ఎల్నినో ప్రభావంతో సరైన వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వృథా అవుతున్న నీటిని ఆపకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి మరమ్మతులు చేపించాలని కోరుతున్నారు.

రామదుర్గం టీడీపీ అభ్యర్థిగా సోమశేఖర్ నాయుడు నామినేషన్.

గ్రామాభివృద్ధికి మరో అవకాశం ఇవ్వండి.. సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తా.

ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం పరిధిలోని రామదుర్గం గ్రామ సర్పంచ్ పదవికి టీడీపీ అభ్యర్థిగా బోయ సోమశేఖర్ నాయుడు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కుటుంబానికి టీడీపీతో సుదీర్ఘ అనుబంధం ఉందన్నారు. తన తండ్రి తిమ్మయ్య టీడీపీ పార్టీలో కొనసాగారని, తన తల్లి బోయ లక్ష్మీదేవి 1999లో రామదుర్గం సర్పంచ్‌గా విజయం సాధించారని తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రామదుర్గం గ్రామంలో సుమారు రూ.50 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు సోమశేఖర్ నాయుడు తెలిపారు. అలాగే 9, 10 కాలువలకు సంబంధించి డ్రైనేజీ,



రోడ్లు, కాల్వ పనులకు దాదాపు రూ.30 లక్షల వరకు నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.

గ్రామంలో ఇంకా సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని, తనకు సర్పంచ్‌గా ఒకసారి అవకాశం కల్పించి గెలిపిస్తే మిగిలిన సమస్యలను కూడా ప్రాధాన్యతతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రామదుర్గం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలనే సంకల్పం తనకు ఉందని తెలిపారు.

ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో తాము బలపరిచిన టీడీపీ అభ్యర్థిని ప్రజలు గెలిపించారని, అదే ఆదరణను కొనసాగిస్తూ తనను కూడా ఆశీర్వదించాలని సోమశేఖర్ నాయుడు కోరారు. గ్రామ ప్రజల సహకారంతో రామదుర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు.

ఎ .ఎన్.కె ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో రాష్ట్రస్థాయి త్రోబాల్,

వాలీబాల్ పోటీలను ప్రారంభించిన బీసీ ఇందిరా రెడ్డి

బనగానపల్లె, నవంబర్ 15,పల్లెవెలుగు ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతో పాటు పోటీల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు





కోవెలకుంట్ల పట్టణంలోని ఎ.ఎన్. కె ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి త్రోబాల్, వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి వర్యులు బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.

క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొంటున్నారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి, వారి ప్రతిభను వెలికితీయడమే ఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్, యూత్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్, ఎ. ఎన్. కె ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ గాలేసాహెబ్ గారి అల్లిహుస్సేన్, టీడీపీ నాయకులు డాక్టర్ పేరా శ్రీధర్ రెడ్డి, అధ్యాపకులు, క్రీడకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

నంద్యాల జిల్లా సాఫ్ట్ బాల్ కమిటీ

-చైర్మెన్ గా కె శ్రీనాథ రెడ్డి, వైస్ చైర్మెన్ భ్రహ్మానందరెడ్డి

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 15, పల్లె వెలుగు నంద్యాల జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మెన్ గా కె. శ్రీనాథ రెడ్డి, కారస్పాండెంట్, విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆళ్లగడ్డ, వైస్ చైర్మెన్ గా ఎం వీ భ్రహ్మానంద రెడ్డి, అధ్యక్షులు గా విష్ణువర్ధనరెడ్డి, కార్యదర్శిగా ఉమాదేవి, కోశాధికారి సుబ్బారావు లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఆదివారం స్థానిక విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో నంద్యాల జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం, అలాగే ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాఫ్ అబ్సర్వర్ గా డిఎస్ డిఒ ఎం ఎన్ వీ రాజు, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సీఈఓ వెంకటేషులు, కర్నూలు జిల్లా సెక్రెటరీ విజయ్ కుమార్ అబ్సర్వర్ లుగా



హాజరయ్యారు. ఈ అబ్సర్వర్ ల ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కొత్తూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర పుణ్యక్షేత్రంలో కార్తీకమాసం సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా పాణ్యం మండలం పరిధిలో ఉన్న



ఎంతో పురాతన విశిష్టతగల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వల్లి సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో కార్తీకమాసం సందర్భంగా ప్రతి ఆదివారము రక్తదాన శిబిరం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కంపమల్ల సత్యనారాయణ శర్మ స్వామి సహకారంతో నిర్వహించడం జరుగుతుందని రెడ్ క్రాస్ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు .

మొదటి ఆదివారం సందర్భంగా కొత్తూరులో ఈరోజు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం నందు ఆలయ ప్రధాన అర్చకులను రెడ్ క్రాస్ సన్మానించడం జరిగింది. రక్తదాతలను ప్రశంస పత్రాలతో అభినందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కర్నూల్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావు, కర్నూల్ రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు భీమాశంకర్ రెడ్డి, రక్తదాన శిబిరం సహాయకులు వనం మహేంద్ర, మసీదు సురేష, నంద్యాల రెడ్ క్రాస్ డి ఎఫ్ ఓ అబ్దుల్లా, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



బనగానపల్లె , నవంబర్ 15, పల్లెవెలుగు పట్టణంలోని గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఆదివారం గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు . గ్రంథాలయంలో పాఠకులకు పుస్తకాలగురించి వివరించారు. పుస్తకాలు జ్ఞానబండారాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కే .అరుణ గీత మణి , పాఠకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

బనగానపల్లె, నవంబర్ 15, పల్లెవెలుగు బనగానపల్లె పట్టణంలోని కరెంట్ ఆఫీస్ సమీపంలో ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొని బైక్‌పై వెళ్తున్న 9వ తరగతి విద్యార్థి సూర్య కుమార్(14) మృతి చెందాడు. ఆదివారం యనకండ్ల గ్రామానికి చెందిన నాగేశ్వరరావు రాణి దంపతుల కుమారుడు సూర్య కుమార్ టీవీఎస్ బైక్ ఫిల్టర్ నీళ్లు తెచ్చేందుకు బనగానపల్లెకు వచ్చారు. పట్టణంలోని కరెంటు ఆఫీస్ సమీపంలో యూటర్న్ తీసుకుంటున్న సూర్య కుమార్ ను ప్రొద్దుటూరు డిపోకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి.





చికిత్స నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు అక్కడి వైద్యులు చికిత్స నిర్వహించి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు వైద్యశాలకు సిఫారత్ చేశారు కర్నూలు వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో సూర్య కుమార్ మృతి చెందారు. సూర్యకుమార్ పట్టణంలోని రవ్వలకొండ మీద ఉన్న మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్నారు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు . ఒక్కగానొక్క కుమారుడు రోడ్డు ప్రమాదంలో అకాల మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

మొదటిరోజు సర్పంచ్

స్థానాలకు10,వార్డుసభ్యులకు23నామినేషన్ దాఖలు

దొర్నిపాడు నవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలం లో ఉన్న 11 గ్రామ పంచాయతీలకు 108 వార్డు సభ్యులకు గాను మొదటి రోజు ఆదివారం 10 సర్పంచి స్థానాలకు 23 వార్డు సభ్యులకు నామినేషన్లు వచ్చినట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు ,ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ దొర్నిపాడు3సర్పంచ్ స్థానాలకు 14వార్డు సభ్యులకునామినేషన్లు వచినట్లుఆమెతెలిపారు, ఈ సందర్భంగాఆమెమాట్లాడుతూ కిష్టిపాడు 2సర్పంచ్ స్థానాలకు కొండాపురం4సర్పంచ్ 9 వార్డు సభ్యులు, కొత్తపల్లి1సర్పంచ్ స్థానానికి నామినేషన్లు అభ్యర్థులు వేసినట్లు ఆమె తెలిపారు, మొత్తం 10సర్పంచ్ స్థానాలకు 23 వార్డు సభ్యులకు నామినేషన్ వచ్చినట్లు తెలిపారు 16, 17 రెండు రోజులు సమయం ఉండడంతో మరి కొంతమంది నామినేషన్ దాఖలు వేసుకోవడానికి అవకాశం ఉందన్నారు, ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



కొత్తూరు సుబ్బారాయుడు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన
వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు కాటసాని ప్రసాద్ రెడ్డి

బనగానపల్లె, నవంబర్ 15,పల్లెవెలుగు కొత్తూరు సుబ్బరాయుడు ఆలయంలో శ్రీ పల్లి



సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బనగానపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేసిన ఆలయ అర్చకులు.

వివాహ కార్యక్రమం నకు హాజరయి నూతన వధూవరులను
ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బనగానపల్లె, నవంబర్ 15,పల్లెవెలుగు బేతంచర్ల పట్టణం లోని శ్రీ సాయి బాబా కళ్యాణ మండపం లో బనగానపల్లె మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన చింతల కేశవ రావు కుమార్తె వివాహానికి హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

వివాహ వేడుకకు హాజరయిన బీసీ ఇందిరా రెడ్డి



బనగానపల్లె, నవంబర్ 15,పల్లెవెలుగు సంజామల మండల కేంద్రానికి చెందిన తొమ్మండ్రు భాగ్యలక్ష్మి మరియు రవికుమార్ దంపతుల ఆహ్వానం మేరకు నంద్యాల పట్టణంలోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ వైభవం ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన వారి కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీసీ ఇందిరా రెడ్డి

భక్తజనసంద్రంతో కళకళలాడుతున్న మహానంది

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రం అశేష భక్త జనవాహినితో జనసంద్రంగా మారి కళకళలాడుతుంది. కార్తీక మాసం మొదటి ఆదివారం కావడంతో శ్రీ కామేశ్వరి దేవి



సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. రెండో శనివారం ఆదివారం కలిసి రావడంతో పలు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఆలయంలోని పుష్కరిణిలలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి, మహిళలు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగిస్తూ కార్తీక మాస పూజలను నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూ లైన్లు భక్తులతో కిటకిటలాడాయి. క్షేత్ర పరిసరాలు భక్తుల శివనామస్మరణలతో మార్మోగాయి.ఆలయ అధికారులు భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

తొలిరోజు నామినేషన్లు దాఖలు చేసిన
వైసీపీ మద్దతుదారులు .

రుద్రవరం.పల్లె వెలుగు: రుద్రవరం మండలంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఆదివారం తొలి రోజు రెండు గ్రామాలలో వైసీపీ మద్దతుదారులు నామినేషన్ దాఖలు చేశారు. చిన్నకంబలూరు గ్రామంలో అన్ రిజర్వుడు మహిళకు కేటాయించడంతో వైసీపీ నాయకుడు పోచం లక్ష్మీకాంత్ రెడ్డి సతీమణి వైసిపి మద్దతుదారురాలు పోచం సులోచనమ్మ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అలాగే బీరవోలు గ్రామంలో ఎస్సీ మహిళకు రిజర్వు కావడంతో వైసిపి మద్దతుదారురాలు జ్యోతి నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమాలలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నంద్యాల ప్రజలకు ముఖ్య గమనిక --
ప్రత్యేక రైలు సర్వీసు

నంద్యాల, నవంబర్ 14. పల్లె వెలుగు:భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల రైళ్ల వివరాలు: ? రైలు నం. 08031 -- సంత్రాగచ్చి నుండి శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం – బయలుదేరు: మంగళవారం, 17.11.2026
– సంత్రాగచ్చి నుండి మధ్యాహ్నం 12:40 గంటలకు బయలుదేరుతుంది.
– నంద్యాల చేరుకునే సమయం: బుధవారం మధ్యాహ్నం 2:45 గంటలకు.
– శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం చేరుకునే సమయం: బుధవారం రాత్రి 11:30 గంటలకు.
?? రైలు నం. 08032 -- శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం నుండి సంత్రాగచ్చి
– బయలుదేరు: బుధవారం, 18.11.2026
– శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం నుండి ఉదయం 8:00 గంటలకు బయలుదేరుతుంది.



– నంద్యాల చేరుకునే సమయం: గురువారం తెల్లవారుజామున 4:20 గంటలకు.
– సంత్రాగచ్చి చేరుకునే సమయం: గురువారం రాత్రి 11:00 గంటలకు.
నంద్యాల మీదుగా ప్రయాణించే ముఖ్యమైన రైలు సమయాలు:
రైలు నంబర్, స్టేషన్, రాక, బయలుదేరు
08031, నంద్యాల, 14:45, 14:50
08032, నంద్యాల, 04:20, 04:25
ఈ ప్రత్యేక రైళ్లలో మొత్తం 23 ఐసీఎఫ్ కోచ్‌లు ఉంటాయి. ప్రయాణికుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేయనున్నారు.
కావున నంద్యాల పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు, ఇతర ప్రయాణికులు ఈ ప్రత్యేక రైలు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరడమైనది.గమనిక: రైళ్ల సమయాలు మరియు ప్రయాణ వివరాలను ప్రయాణానికి ముందు అధికారిక రైల్వే విచారణ ద్వారా నిర్ధారించుకోవాలి.

బొల్లవరం టీడీపీలో బీటలు

- పార్టీని నమ్ముకున్న వాళ్ళని కాదని ఇతరులకు ప్రాధాన్యం
- పెరిగిపోతున్న అసంతృప్తులు
- మారుతున్న రాజకీయ సమీకరణాలు!

పల్లె వెలుగు (నందికొట్కూరు) : నంద్యాల జిల్లా





నందికొట్కూరు మండలం బొల్లవరంలో టిడిపి బీటలు వారుతోందా.. గ్రామంలో అసంతృప్తి జ్వాలలు ఎగిసి పడుతున్నాయా.. అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు మొదలైనప్పటి నుంచి గ్రామంలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారుతున్నాయి. పార్టీని నమ్ముకున్న వాళ్ళను కాదని ఇతరులకు ప్రాధాన్యత ఇవ్వడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. కొంతమంది నాయకులు తమ స్వార్థ రాజకీయం కోసం గ్రామంలో కుట్ర రాజకీయాలకు తెర లేపారన్న వాదన బలంగా వినిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఎమ్మెల్యే స్థాయి లాంటి నాయకులు స్పందిస్తే గాని ఇక్కడ పరిస్థితి అధికార పార్టీకి అనుకూలంగా ఉండే పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటికైనా జిల్లా స్థాయి నాయకులు స్పందించకపోతే ఇప్పటికే ఎంపీటీసీ ఎన్నికల్లో ఆ గ్రామం నుంచి ఘోర ఓటమిపాలు చవిచూసిన టిడిపికి మరో ఎదురు దెబ్బ తగలక మానదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో అధిక మెజార్టీ అందించిన గ్రామం

నందికొట్కూరు మండలం బొల్లవరం గ్రామం ప్రస్తుతం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి భారీ మెజారిటీ అందించి పార్టీ విజయానికి అండగా నిలిచిన ఈ గ్రామంలో ప్రస్తుత నెలకొన్న రాజకీయ పరిస్థితులు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఒకప్పుడు పార్టీకి గట్టి మద్దతుగా నిలిచిన గ్రామంలో ఇప్పుడు పరిస్థితులు మారడానికి కారణాలేమిటన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

గ్రామంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులకు స్థానిక నాయకత్వంలో సమన్వయ లోపం కనిపిస్తోంది. దీంతో పార్టీ కార్యకర్తల్లో అసంతృప్తి పెరుగుతోంది. అభ్యర్థుల ఎంపికలో తీసుకున్న నిర్ణయాలు పార్టీపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి.

40 ఏళ్లుగా జెండాను నమ్ముకొని పని చేస్తే...

సుమారు 40 ఏళ్లుగా పార్టీ జెండాను మోసి, పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న పాతతరం కార్యకర్తల మనోభావాలను నాయకత్వం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బొల్లవరం గ్రామానికి చెందిన రాముడు 40 వేలుగా పార్టీని నమ్ముకుని పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు. ప్రస్తుతం బూతు లెవెల్ ఇన్చార్జిగా కూడా ఉన్నారు. ప్రస్తుతం బొల్లవరం గ్రామ సర్పంచి స్థానం ఎస్సీకి రిజర్వ్ కావడంతో బోరెల్లి రాముడు టిడిపి సానుభూతిపరుడిగా బరిలో నిలవాలని భావించారు. గ్రామంలో వీరి ఓటు బ్యాంకు కూడా అధికంగానే ఉంది. గెలుపు ఓటములను ప్రభావితం చేసే బలం వీరికి ఉంది. అలాంటి బోరెల్లి రాముడును కాదని స్థానిక టిడిపి నాయకుడు తమ చెప్పు చేతుల్లో ఉండే వ్యక్తులను సర్పంచ్ గా నిలబెట్టాలని నియోచిస్తున్నాడు. దీంతో

పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనని వ్యక్తిని ముందుకు తెచ్చి.

ప్రస్తుత నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఉన్న, బొల్లవరం గ్రామానికి చెందిన ప్రసాద్ రెడ్డి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న బోరెల్లి రాముడును గుర్తించకపోవడంతోనే ఇప్పుడు అసలు సమస్య మొదలైంది. ఏనాడు కూడా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనని వ్యక్తిని తీసుకొచ్చి సర్పంచ్ గా నిలబెట్టాలనుకోవడంతో బోరెల్లి రాముడు తో పాటు సర్పంచ్ గా నిలబడాలని అనుకున్న మరో ఇద్దరు కూడా అసంతృప్తితో రగిలిపోతున్నారు. వీరందరూ కూడా పార్టీ కార్యక్రమంలో సురుకుగా పాల్గొని ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికలప్పుడు గ్రామంలో అత్యధిక మెజార్టీ రావడానికి కృషి చేశారు. అలాంటి వారిని కాదని ప్రసాద్ రెడ్డి అని నాయకుడు తమ చెప్పు చేతుల్లో ఉండే వ్యక్తిని తీసుకొచ్చి సర్పంచ్ గా నిలబెట్టాలని చూడడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు.

ఎంపీటీసీ ఓడిపోయినా మారని తీరు..

గ్రామంలో ఇప్పటికే ఎంపీటీసీ స్థానాన్ని కోల్పోయారు. కేవలం తన ఇంట్లో పనిచేసే జీతగానికి టికెట్ ఇచ్చుకోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందన్న విమర్శలు కూడా వినిపించాయి. ఇప్పుడు తిరిగి సర్పంచ్ స్థానానికి కూడా అదే పరిస్థితి ఆనందన్న అభిప్రాయం వినిపిస్తోంది. అయినప్పటికీ ప్రసాద్ రెడ్డి తన పంథా మార్చుకోకుండా తనకు అనుకూలంగా ఉండి, తాను చెప్పినట్టు నడుచుకునే వ్యక్తినే సర్పంచ్ గా నిలబెట్టాలనుకోవడంపై చర్చగా మారింది. అది కూడా ఎలాంటి రాజకీయ పరిణతి లేని వ్యక్తం తెచ్చి టిడిపి సర్పంచ్ గా నిలబెట్టాలనుకోవడం దారుణమని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

సాంతంగా నామినేషన్ వేసేందుకు రెడీ..

ప్రస్తుత రాజకీయ సమీకరణల నేపథ్యంలో బోరెల్లి రాముడు సొంతంగా నామినేషన్ వేసేందుకు రెడీ అవుతున్నారు. ఇలా చేయడం వల్ల టీడీపీకే భారీగా దెబ్బ పడే అవకాశం ఉంది. మొదటినుంచి టిడిపిలోనే ఉన్నాడు కాబట్టి ఆ పార్టీ ఓట్లే చీలే అవకాశం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. ఓవైపు వైసీపీ నుంచి బోరెల్లి రాముడుకు ఆహ్వానం ఉన్నా సొంతంగానే నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి గ్రామంలో జరుగుతున్న పరిణామాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. పార్టీ కోసం పనిచేసిన నాయకులను గుర్తించాల్సిన అవసరం అంతకన్నా ఎక్కువ ఉంది.

పట్టణ వైస్సార్సీపీ నాయకులతో, కార్యకర్తల తో
మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎన్నికల సమీక్ష

బనగానపల్లె, నవంబర్ 15,పల్లెవెలుగు బనగానపల్లె పట్టణ వైస్సార్సీపీ కార్యాలయం నందు రెండవ విడతలో జరుగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా బనగానపల్లె పట్టణ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి
గ్రామ పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలని వైస్సార్సీపీ శ్రేణులకు పిలుపునిచ్చిన బనగానపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియ చేసి రాబోవు గ్రామపంచాయతీ ఎన్నికలలో వైస్సార్సీపీ సపోర్ట్ చేసిన అభ్యర్థుల గెలుపుకొరకు మనసుపూర్తిగా పనిచేసి వారి గెలుపుకు కృషిచేస్తామని ముక్తకంఠంతో తెలియజేసారు





డీఈఓ సార్ నాకు మరమ్మత్తులు చేయించండి మీకు చల్లటి నీరు అందిస్తాను.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా కేంద్రంలో డీఈఓ కార్యాలయంలో వాటర్ ఫిల్టర్ మరమ్మత్తులకు నోచుకోక మూలన పడింది. వచ్చే పోయే వారికి వాటర్ ఫిల్టర్ సార్ డీఈఓ కి చెప్పి నాకు మనమత్తులు చేయించండి మీరు ఇక్కడికి వచ్చి వెళ్లేటప్పుడు మీ దాహానికి మీకు చల్లటి నీరు అందిస్తానని ఆవేదనతో వచ్చే పోయే వారి వైపు ఆప్యాయంగా చూస్తూ మూలన ఉండిపోతుంది. వేలకు వేలు విలువచేసే వాటర్ ఫిల్టర్ కు డీఈఓ కార్యాలయ సిబ్బంది మరమత్తులు చేయించకుండా మూలన పడివేయడంతో ప్రతి ఒక్కరు కార్యాలయానికి వచ్చి వెళ్లేవారు మంచినీటి వసతి లేక వచ్చి పోయేవారు గుసగుసలాడుకుంటున్నారు. వచ్చే వేసవి కాలానికి నంద్యాల జిల్లా కేంద్రంలో డీఈఓ కార్యాలయంలో మూలనపడ్డ వాటర్ ఫిల్టర్ ను మరమ్మత్తులు చేయించి కార్యాలయానికి వచ్చే పోయే వారికి మంచినీటి వసతి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



నంద్యాల డీఈఓ కార్యాలయంలో మరమ్మత్తులకు నోచుకోని వాటర్ ఫిల్టర్.




ప్రభుత్వ కార్యాలయాలకు రాజముద్ర లేని బోర్డులు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా లో ప్రభుత్వ కార్యాలయాలకు రాజ ముద్ర లేని బోర్డులు దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అడ్వాటేజ్లతో దర్శనమిస్తున్న బోర్డులు మా ఫంక్షన్ హాల్ లో పెళ్లిళ్లు, పేరంటాలు, ఫంక్షన్లు, ఎంగేజ్మెంట్ లు చేసుకోండి, మా వెంచర్ లో ప్లాట్లు కొనండి, మా షాపింగ్ మాల్ లో సరుకులు కొనండి, అతి తక్కువ ధరలకు అన్ని సౌకర్యాలతో మీకు తగిన విధముగా వసతులు ఉన్నాయని అడ్వటైజ్ బోర్డులు దర్శనమిస్తున్నాయి.

ప్రభుత్వ కార్యాలయాలకు రాజముద్రలేని బోర్డులు చూసిన ప్రతి ఒక్కరు నవ్వు ఆపుకోలేక ముక్కున వేలు వేసుకుని వెళ్ళిపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద కార్యాలయాల బోర్డులకు ఇలా అడ్వటైజ్మెంట్ ఉండవచ్చా ? అని పలువురు మేధావులు, పట్టణ ప్రజలు విమర్శించుకుంటున్నారు. ప్రభుత్వ అధికారులు కాసులకు కక్కుర్తి పడి ఫంక్షన్ హాల్ యజమానులతో, బిల్డర్ లతో, షాపింగ్ మాల్ వాళ్లతో తమ కార్యాలయాలకు రాజ ముద్ర లేని బోర్డు వేయించుకోవడం ప్రభుత్వ అధికారులకు తగునా అని పలువురు విమర్శించుకుంటున్నారు. ఏదేమైనా జిల్లా కలెక్టర్ స్పందించి నంద్యాల జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు సర్కార్ రాజా ముద్ర లేని బోర్డు ఉద్యోగులకు, ప్రజలకు దర్శనమిస్తున్న అడ్వటైజ్మెంట్ బోర్డు తొలగించి, ప్రభుత్వ కార్యాలయాలకు రాజముద్రలేని అడ్వటైజ్మెంట్ బోర్డులు బిగించుకున్న ప్రభుత్వ కార్యాలయాల

అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటూ రాజముద్ర ఉన్న ప్రభుత్వ గుర్తింపుతో కార్యాలయాలకు బోర్డులు అమర్చే విధంగా చూడాలని పలువురు మేధావులు, ప్రజలు కోరుతున్నారు.




ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం

----చైర్మన్ రమణయ్య

కడప నవంబర్ 15





ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వై ఎస్ ఆర్ కడప జిల్లా ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం కడప నగరం లోని కెమిస్ట్రీ భవనము నందు ఆదివారం ఉదయం జరిగింది. సమావేశనికి ముఖ్య అతిధిగా పాల్గొన్న శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వుండే ఈ సెంటర్స్ నిర్వాహకులు తమ దగ్గరకు వచ్చే రోగుల జబ్బు నయం కావడానికి సరైన వైద్యుల పేరు సూచించిన మంచి పేరు తెచ్చుకోగలరన్నారు. వైద్య శాస్త్రములో భారతదేశ చరకుల చరక సంహిత శుశృతుల గ్రంధాలే మార్గదర్శకమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సెంటర్స్ నిర్వాహకులు నైపుణ్య వైద్యుల వివరాలు తెలుసుకుంటూ వుండాలన్నారు. మారుమూల పల్లె ప్రాంత ప్రజలతో మమేకమై ప్రభుత్వము అందించే ఆరోగ్య పరమైన సౌకర్యాలు తదితరాలను వివరించిన ప్రజాభిమానం పొందగలరన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ హాస్పిటల్స్ వివరాలు ఏ హాస్పిటల్ ఎటువంటి నిపుణులు ఉన్నారో ఎప్పటికప్పుడు తాజా సమాచారం పొంది ఆ వివరాలు రోగులు వారి కుటుంబ సభ్యులతో పంచుకుంటే వారికీ చాలా సహాయం చేసిన వారే కాకుండా ప్రాణాపాయం నుంచి కాపాడిన వారు కాగలరన్నారు. గ్రామాలు బలంగా ఆరోగ్యంగా ఉన్ననాడు వ్యవసాయం అభివృద్ధి చెందు తుందన్నారు. దీని కారణంగా స్తూల స్వదేశీ ఉత్పత్తులు పెరిగి దేశ ప్రతిభ ప్రకాశిస్తుందన్నారు. వైద్య రంగములో మన ఋషి పరంపర నుంచి నేటి వరకు సాధించిన గొప్పతనాన్ని శంకర్ వివరించినప్పుడు నిర్వాహకులు కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు. చివర గా డాక్టర్ శంకర్ ను అసోసియేషన్ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో ప్రధమ చికిత్స సంఘ చైర్మన్ ఏ.రమణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్, ఎన్ కొండారెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ పి వెంకటేశ్వర్లు, జి బ్రహ్మానందరెడ్డి, జనరల్ సెక్రెటరీ, ఏ చంద్రశేఖర్ సెక్రెటరీస్, పి కృష్ణయ్య, జి పెద్ద రెడ్డప్ప, ఏ చంద్రశేఖర్ సలహాదారుడు వి. మల్లికార్జునరావు, కార్యవర్గ సభ్యులు, రవీంద్రబాబు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు

నరసాపురం నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్ఐ మహమ్మద్ రఫీ.

రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం మండలం నరసాపురం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని రుద్రవరం ఎస్ఐ మహమ్మద్



రఫీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల నిబంధనలు పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా సహకరించాలని సూచించారు. నామినేషన్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించి పోలీసు సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

తొలిరోజే 73 నామినేషన్లు.

-నంద్యాల మండలంలో పంచాయతీ ఎన్నికల సందడి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నంద్యాల మండలంలో ఉత్సాహంగా ప్రారంభమైంది. తొలిరోజే అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు



దాఖలు చేశారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్ స్థానాలకు 23 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 50 నామినేషన్లు కలిపి మొత్తం 73 నామినేషన్లు దాఖలయ్యాయి.గ్రామాల వారీగా చూస్తే పులిమద్ది గ్రామంలో సర్పంచ్ స్థానానికి అత్యధికంగా 7 నామినేషన్లు, కొత్తపల్లిలో వార్డు సభ్యుల స్థానాలకు అత్యధికంగా 15 నామినేషన్లు నమోదయ్యాయి. భీమవరంలో వార్డు సభ్యులకు 9, పులిమద్దిలో 6, రాయమాల్పురంలో 5 నామినేషన్లు దాఖలయ్యాయి.

తొలిరోజే నామినేషన్ల ప్రక్రియకు మంచి స్పందన రావడంతో గ్రామాల్లో ఎన్నికల వేడి మొదలైంది. రానున్న రోజుల్లో నామినేషన్ల సంఖ్య మరింత పెరిగే

శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదే శ్రీనివాస నాయుడు

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 15, పల్లె వెలుగు అహోబిలం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఆళ్ళగడ్డ విచ్చేసిన ఈయన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించు కున్నారు, అలాగే రామతీర్థం పుట్టాలమ్మ తల్లిని దర్శించుకున్నారు.

స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆయన వెంట పిఆర్టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి కరుణానిధి మూర్తి, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ధనుంజయ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై వి రమణయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎస్. ఎం. భాష, ఆళ్ళగడ్డ మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, నాయకులు శ్రీనివాసులు, ప్రదీప్, మహేష్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



పల్లె వెలుగు ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 15 ఆళ్లగడ్డ పట్టణం రామాలయం వీధికి చెందిన ఆర్.ఐ ప్రభాకర్ కుమారుడు సురేష్ గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం తెలిసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మృతుని నివాసానికి వెళ్లి సురేష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర ఎన్జీవోల సంఘం ఉపాధ్యక్షులు వంగాల దస్తగిరి రెడ్డి, జయ చంద్రారెడ్డి పలువురు నాయకులు తదితరులు మృతుడు సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు.

వీరవరంలో సర్పంచ్ అభ్యర్థి తోట ఈశ్వరరావుకు బ్రహ్మరథం



కిర్లంపూడి, నవంబర్ 15 పల్లె వెలుగు:- కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థి తోట ఈశ్వరరావు ఎన్నికల ప్రచారానికి విశేష ఆదరణ లభించింది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ బలపరచిన ఆయనకు గ్రామంలో అడుగడుగునా పూలమాలలు, మంగళహారతులతో మహిళలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. సర్పంచ్ అభ్యర్థిగా ఆయనను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని స్థానికులు హామీ ఇచ్చారు. పద్నాలుగవ వార్డు సభ్యులు గూడాల అంబేద్కర్, పదమూడవ వార్డు సభ్యులు దాదాల విక్రమ్ తమ వార్డుల్లో తోట ఈశ్వరరావుతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తోట ఈశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సహకారంతో వీరవరం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలు లేకుండా చూస్తానని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కిర్లంపూడి జడ్పీటీసీ సభ్యులు తోట రవి, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, వీరవరం గ్రామ టీడీపీ అధ్యక్షులు గొల్లపల్లి సూరిబాబు, మాదారపు జేజేలు, తుమ్మర ప్రసాద్ తో పాటు మహిళలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

కుతుకులూరులో పీస్ కమిటీ సమావేశం

అనపర్తి, నవంబర్ 15 (పల్లె వెలుగు:- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించేందుకు అనపర్తి మండలం కుతుకులూరు గ్రామంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. అనపర్తి ఎస్సై వినయ్ ప్రతాప్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుమంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా



సీఐ సుమంత్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఎవరూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రజలందరూ సంయమనం పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు

అయ్యప్ప స్వాములకు గంటా కుటుంబ సభ్యుల భిక్ష

కొయ్యలగూడెం, నవంబర్ 15పల్లె వెలుగు:- స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, భారీ ఎత్తున దిగ్విజయంగా నిర్వహించారు. మండల దీక్షల నేపథ్యంలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. గంటా వెంకట లక్ష్మణరావు, ఆయన భార్య గంగాభవాని, వారి కుమారుడు, కుమార్తెలు సృజన మహిత, జై సత్య సాధవ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ బృహత్తర అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఈ అన్నదాన ప్రక్రియ మొదలైంది. నలభై ఒక్క రోజుల మండల దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములతో పాటు భారీ సంఖ్యలో విచ్చేసిన భక్తులు, స్థానికులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అన్నదాన శిబిరంలో అన్ని సౌకర్యాలను నిర్వాహకులు కల్పించారు. దాతలు ముందుకు వచ్చి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆర్థిక తోడ్పాటు అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ ప్రాంగణమంతా భారీగా తరలివచ్చిన భక్తులతో, స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కొయ్యలగూడెంలో దిగ్విజయంగా సాగుతున్న ఈ అన్నదాన కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తి నింపుతున్నాయని పలువురు ప్రశంసించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన దాతల కుటుంబ సభ్యులపై అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలని ఆలయ నిర్వాహకులు, తోటి స్వాములు ఆకాంక్షించారు



తాళ్లపూడిలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాముల భిక్ష

తాళ్లపూడి, నవంబర్ 15 పల్లె వెలుగు:- సేవే పరమావధిగా తాళ్లపూడిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో దిగ్విజయంగా నిర్వహించారు. నలభై ఎనిమిది రోజుల మండల దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. ప్రక్కిలంక వాస్తవ్యులు, మోటార్ సైకిల్ మెకానిక్ అడపా రామకృష్ణ, ఆయన భార్య సత్యవతి దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ అన్నదాన భిక్షను భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. ఉదయం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఈ అన్నదాన ప్రక్రియ మొదలైంది. భారీ సంఖ్యలో విచ్చేసిన స్వాములు, భక్తులు, స్థానికులు ప్రసాదాన్ని స్వీకరించారు. దాతలు ముందుకొచ్చి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తోడ్పాటు అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అన్నదాన శిబిరంలో అన్ని సౌకర్యాలు కల్పించారు. భక్తులకు, స్వాములకు గోకవరపు వెంకట నాగ మాణిక్యం, ఆయన భార్య భాను దీప్తి దంపతులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ పవిత్ర కార్యక్రమానికి సహకరించిన దాతల కుటుంబాలపై అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలని నిర్వాహకులు, స్వాములు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేదార్ గురుస్వామి, మైగాపులు సత్యనారాయణ గురుస్వాముల శరణుఘోషతో, భారీగా తరలివచ్చిన భక్తుల స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుని మారుమోగింది



మానవత సంస్థ ఆధ్వర్యంలో పేదలకు ఆర్థిక సాయం

బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారుల చేతుల మీదుగా చెక్కుల పంపిణీ..

చాగల్లు, నవంబర్ 15 పల్లె వెలుగు:-దినపత్రిక)



కొవ్వూరు మండలం చాగల్లులోని ప్రసిద్ధి చెందిన షీనా డే కేర్ సెంటర్ ఆవరణలో ఆదివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్థ ప్రెసిడెంట్ జుట్టా కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆపదలో ఉన్న ఇద్దరు బాధితులకు మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించారు. వాకా ధనరాజు కుమారుడు వాకా దుర్గా కుమార్ కు చెవిటి మిషన్ కొనుగోలు నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సాయాన్ని వారి తల్లి వాకా ధనలక్ష్మికి అందజేశారు. అలాగే ఇటీవలే హెర్నియా ఆపరేషన్ చేయించుకున్న మొహమ్మద్ రహిముద్దీన్ కు మందుల ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల సాయాన్ని ఆయన భార్యకు అందించారు. బాలల దినోత్సవం సందర్భంగా ఈ రెండు చెక్కులను చిన్నారుల చేతుల మీదుగా లబ్ధిదారులకు ప్రదానం చేసినట్లు సంస్థ ప్రెసిడెంట్ జుట్టా కృష్ణమూర్తి, ట్రెజరర్ పర్వతని సూరిబాబు, చైర్మన్ జుజ్జవరపు వెంకటకృష్ణ ప్రసాద్ తెలిపారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలను గుర్తించి అనేకమంది సభ్యత్వం తీసుకుంటున్నారని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యత్వం పన్నెండు వందల రూపాయలు, సింగిల్ సభ్యత్వం ఆరు వందల రూపాయలు ఉంటుందని వివరించారు. ప్రజలందరూ సంస్థలో సభ్యత్వం తీసుకుని ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందించాలని చైర్మన్ బొజ్జవరపు వెంకట ప్రసాద్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

సర్పంచ్ ఎన్నికల బరిలో సీనియర్ నాయకులు

తాళ్లపూడి, నవంబర్ 15 పల్లె వెలుగు:- మండలంలో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖులు తమ నామినేషన్లను దాఖలు చేయనున్నారు. తాళ్లపూడి గ్రామం నుంచి గతంలో సర్పంచ్ గా గెలిచి, సుమారు పది సంవత్సరాల కాలం పాటు గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించిన నామన పరమేశ్వరరావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఆయన సేవలు, అనుభవం గ్రామ అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని స్థానికులు విశ్వసిస్తున్నారు. ?మండలంలోని ప్రక్కిలంక గ్రామ పంచాయతీ నుంచి సీనియర్ నాయకులు కొప్పాక కోటీన్స్ నామినేషన్ వేయనున్నారు. గత నలభై సంవత్సరాలుగా వారి కుటుంబం ప్రజలకు నిరంతర సేవలు అందిస్తోంది. గతంలో ఎంపీపీగా పనిచేసిన ఆయనకు స్థానిక సమస్యలపై, పరిపాలనపై అపారమైన అనుభవం ఉంది. మలకపల్లి గ్రామం నుంచి తెలుగుదేశం సీనియర్ నాయకుడు, కేంద్ర ప్రభుత్వ నిర్మల్ పురస్కార గ్రహీత మద్దిపాటి ప్రకాశం నామినేషన్ దాఖలు చేయనున్నారు. సర్పంచ్ గా పూర్వ అనుభవం ఉన్న ఆయన, గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దగలరని భావిస్తున్నారు. ?ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సంక్షేమం, ప్రగతి మరియు ఆయన సుపరిపాలన స్ఫూర్తితో గ్రామాల రూపురేఖలు మారుస్తామన్నారు. ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధుల సహకారంతో పంచాయతీలను సర్వతోముఖాభివృద్ధి పథంలో నడిపించడమే తమ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఈ ఎన్నికల నామినేషన్ల కార్యక్రమంలో స్థానిక నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనేందుకు సమాయత్తమవుతున్నారు

గిరిజన హక్కుల సాధకుడు బిర్సా ముండాకు బీజేపీ ఘన నివాళులు

యానాం, నవంబర్ 15 పల్లె వెలుగు:- యానాంలో ఆదివారం భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి.



బీజేపీ యానాం మండల అధ్యక్షుడు కాదా పవన్ ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సమావేశమై బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రస్తుత జార్ఖండ్ ప్రాంతంలో 1875లో ముండా ఆదివాసీ తెగలో జన్మించిన బిర్సా ముండా నాటి బ్రిటిష్ పాలకుల అణచివేత, జమీందారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి గిరిజన హక్కులు సాధించిన యోధుడని నాయకులు కొనియాడారు. జాతి హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన తిరుగుబాటు దేశవ్యాప్తంగా పలువురికి ఆదర్శంగా నిలిచిందని, నేటి గిరిజన హక్కుల పరిరక్షణ చట్టాల రూపకల్పనకు ఆ పోరాటమే పునాది అని స్పష్టం చేశారు. కేవలం ఇరవై ఐదేళ్ల వయసులో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలులోనే ప్రాణాలు విడిచిన గొప్ప సమరయోధుడని కీర్తించారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన బిర్సా ముండా పోరాటాన్ని మరుగున పడనివ్వకుండా ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రి మండలి ఆయన జయంతిని జనజాతీయ గౌరవ దివాస్ గా ప్రకటించిందని నాయకులు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో యానాం మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

తెలుగుదేశం పార్టీలో చేరిన ముస్లిం సోదరులు



కొత్తపేట, నవంబర్ 15 (ఆంధ్రప్రదేశ్ సమాచారం, దినపత్రిక) బీసీలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న తెలుగుదేశం పార్టీ పట్ల వెనుకబడిన వర్గాల్లో ఆదరణ రోజురోజుకూ మరింతగా పెరుగుతోంది. ఈ క్రమంలో కొత్తపేట గ్రామానికి చెందిన పలువురు ముస్లిం సోదరులు ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వాడపాలెంలో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ ఆయన స్వయంగా పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో కొత్తపేట గ్రామానికి చెందిన షేక్ కాజబాబు, షేక్ బడేమియా, షేక్ హైదర్, షేక్ మహమ్మద్ ఇంషిజ, సయ్యద్ గౌస్, మహమ్మద్ మాజ్ తో పాటుగా పలువురు ముస్లిం సోదరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఇస్తామని, పార్టీలో వారికి ఖచ్చితంగా సముచిత స్థానం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ మైనారిటీల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోందని, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు

తాడిపూడిలో టీడీపీకి షాక్..

వైఎస్సార్‌సీపీలోకి 25 కుటుంబాల చేరిక

ఆత్రేయపురం, నవంబర్ 15 పల్లె వెలుగు:- తాడిపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, పాలనపై తీవ్ర అసంతృప్తితో గుమ్మడి కళావతి, కులుకల వరప్రసాద్, మిరియాల హెప్సిబా, నందుకుల మేరి రత్నం, నందుకుల చందులతో పాటు మరో 25 టీడీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సమక్షంలో గోపాలపురం గ్రామంలో ఈ చేరికలు చోటుచేసుకున్నాయి. పార్టీలో చేరిన వారందరికీ చిర్ల జగ్గిరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసం రోజురోజుకూ పెరుగుతున్నాయని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ పాలనతో విసిగిపోయిన ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు అడుగులు వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీకి పెరుగుతున్న ఆదరణే తాజా చేరికలకు నిదర్శనమని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ తాజా చేరికలతో తాడిపూడి గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయిందని స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ఈ పరిణామాలు ఎంతగానో దోహదపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు



ప్రపంచ శాంతిని ఆకాంక్షిస్తూ సత్యసాయి అఖండ నామ సంకీర్తన

రావులపాలెం, నవంబర్ 15 పల్లె వెలుగు:-రావులపాలెంలో భక్తిశ్రద్ధలతో సహససాయి గాయత్రీ హోమం రావులపాలెం.. ప్రపంచ శాంతిని ఆకాంక్షిస్తూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సులతో ప్రపంచవ్యాప్తంగా సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో అఖండ నామ సంకీర్తన నిర్వహించారు. శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన ఈ సంకీర్తన ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు 24 గంటలపాటు ఏకకాలంలో కొనసాగింది. ఇందులో భాగంగా రావులపాలెంలోని శ్రీ సత్యసాయి అష్టదళ సేవా పుష్పం (సేవా కేంద్రం)లో భక్తులు భక్తిశ్రద్ధలతో నామ సంకీర్తన నిర్వహించారు. ఆదివారం సహస్ర సాయి గాయత్రీ హోమ యజ్ఞాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సంస్థల్లో విశేష సేవలందించిన పలువురిని దుశ్శాలువాలు, నూతన వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రముఖ వైద్యులు కర్రి బలరామిరెడ్డి, అనంతలక్ష్మి దంపతులు బాబావారికి మహా మంగళహారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని బాబావారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు



శిరివెళ్ళ సర్పంచ్ బరిలో జనసేన నేత పెసరాయి చాంద్ బాషా

శిరివెళ్ళ: సిరివెళ్ల మండల కేంద్రము మేజర్ గ్రామ పంచాయతీ అయినా సిరివెళ్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు పెసరాయి చాంద్ బాషా రంగంలో దిగడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం పార్టీ అధిష్టానం ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నట్టు సమాచారం. అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం రేపు లేదా ఎల్లుండి నామినేషన్ దాఖలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. సౌమ్యుడు ప్రజా సమస్యలపై అవగాహన గల వ్యక్తిగా నీతి నిజాయితీకి నిలువదట్టం పెసరాయి చాంద్ బాషా గారు సర్పంచ్ బరిలో ఉంటే బాగుంటుందని పలు గ్రామస్తులు చెబుతున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు గాను పలు ఉత్తమ అవార్డులు వచ్చిన విషయం మనందరికీ తెలిసిన విషయమే అలాంటి పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన స్థానిక సంస్థల్లో భాగమైన గ్రామ పంచాయతీలు రూపు రేఖలను మార్చే అవకాశం కల్పించాలంటే పెసరాయి చాంద్ బాషా గారు సర్పంచ్ ఎన్నికల్లో దిగాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొన్న జరిగిన ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల సమయంలో జనసేన పార్టీ తరఫున శిరివెళ్ళ మండలం జడ్పిటిసి గా పోటీకి దిగి కూటమి సమాఖ్య స్ఫూర్తికి అనుగుణంగా పొత్తు ధర్మంలో భాగంగా కూటమి పెద్దలు సూచన మేరకు టిడిపి కోసం ఆయన జెడ్పీటీసీ అభ్యర్థిత్వం త్యాగం చేసిన విషయం తెలిసిందే... ఏది ఏమైనా జనసేన పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఆళ్లగడ్డ జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లా రెడ్డి, ఇరిగెల సూర్య నారాయణ రెడ్డి గారి ఆశీస్సులతో సర్పంచ్ బరిలో దిగడానికి సిద్ధమవుతున్నట్టు సమాచారం. ఏం జరుగుతుందో వేచి చూడాలి.



రాజమహేంద్రవరం మేయర్ పీఠం మాదిగలకే దక్కాలి

మాదిగలను విస్మరిస్తే కూటమికి రాజకీయ నష్టమే... ఎమ్మార్పీయస్

రాజమహేంద్రవరం, నవంబర్ 15 పల్లె వెలుగు:-



స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఎమ్మార్పీయస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎస్సీ జనరల్‌గా రిజర్వ్ అయిన రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ మేయర్ పదవిని మాదిగ సామాజిక వర్గానికే కేటాయించాలని ఎమ్మార్పీయస్ నాయకులు ముమ్మిడివరపు చిన సుబ్బారావు మాదిగ, వైరాల అప్పారావు మాదిగ డిమాండ్ చేశారు. చారిత్రక నగరమైన రాజమహేంద్రవరంలో ఎన్నో ఏళ్లుగా మాదిగలకు కీలక రాజకీయ పదవుల్లో తగిన అవకాశం దక్కలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో కూటమి పార్టీలకు మాదిగలంతా గంపగుత్తుగా ఓటేసి గెలిపించారని కూటమి నాయకులు గుర్తించాలన్నారు. గతంలో రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చి చౌదరి జనరల్ స్థానంలోనూ ఎస్సీలకు అవకాశం కల్పించారని, ఇప్పుడు కూటమి పెద్దలు ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించి మేయర్ పదవిని ఇతర సమీకరణాలకు తావులేకుండా మాదిగలకే ఇవ్వాలని కోరారు. మాదిగ అభ్యర్థిని గెలిపించుకునేందుకు తాము ఆర్థికంగా, రాజకీయంగా పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నామని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఏళ్ల తరబడి పదవుల కోసం ఎదురుచూస్తున్న మాదిగలను విస్మరిస్తే రాబోయే రోజుల్లో రాజకీయంగా తమ ఓటు ఎటు మళ్లుతుందో కూటమి పెద్దలు ఆలోచించుకోవాలని ఎమ్మార్పీయస్ హెచ్చరించింది. తమ డిమాండ్‌పై అనుకూల నిర్ణయం రాకుంటే మద్దతు ఇచ్చే ఇతర వర్గాల పెద్దలతో కలిసి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇది మాదిగల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని, మేయర్, కార్పొరేటర్ అవకాశాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ రాష్ట్ర నాయకులు వైరాల అప్పారావు మాదిగ, డాన్ సూరి మాదిగ, వైరాల రమేష్ మాదిగ, తోలేటి రాంప్రసాద్ మాదిగ, యార్లగడ్డ సతీష్ మాదిగ, రాచర్ల సుధ మాదిగ, కత్తి సోమరాజు మాదిగ, వేమగిరి నాగరాజు మాదిగ, బంటుమిల్లి బాలు మాదిగ పాల్గొన్నారు

41 రోజుల పాటు అన్నదాన సేవకు నల్లిమిల్లి వెంకన్న బాబు శ్రీకారం

రాజమండ్రి, నవంబర్ 15 పల్లె వెలుగు:- అయ్యప్ప, భవానీ దీక్షాధారులకు అన్నప్రసాదం అందించాలనే సంకల్పంతో ఎన్‌వీబీ వెంచర్స్ ప్రతినిధి నల్లిమిల్లి వెంకన్న బాబు 41 రోజుల అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అక్టోబర్ 26, 2026 నుంచి ప్రారంభమయ్యే ఈ సేవా కార్యక్రమం 41 రోజుల పాటు కొనసాగనుంది. రాయుడుపాకలు, కోలమూరు పరిసర గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు, భవానీ దీక్షాధారులు, ఇతర దైవ దీక్షలు స్వీకరించిన భక్తుల కోసం ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో స్వాములకు వడి, భిక్ష, అన్నప్రసాదం అందించనున్నారు. ఐదేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆరో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ప్రచార ఫ్లెక్సీలో పేర్కొన్నారు. దీక్షా సమయంలో భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా ఆధ్యాత్మిక సేవలో భాగస్వాములు కావాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నల్లిమిల్లి వెంకన్న బాబు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ 41 రోజుల సేవా కార్యక్రమంలో అయ్యప్ప, భవానీ దీక్షాధారులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించాలని నిర్వాహకులు ఆహ్వానించారు



వైసీపీ మేయర్ అభ్యర్థిగా మాజీ సైనికుడు దాసి వెంకటరావు

నగరానికి పూర్వ వైభవం తీసుకువస్తాం.. కూటమి ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలి

రాజమహేంద్రవరం, నవంబర్ 15 పల్లె వెలుగు:- రెడ్డి ఖరారు చేసినట్లు ప్రకటించారు. సైన్యంలో క్రమశిక్షణతో పనిచేసిన వెంకటరావును తొలి మేయర్‌గా గెలిపించాలని కోరారు. మేయర్ అభ్యర్థితో పాటు బరిలో దిగుతున్న 26 మంది కార్పొరేటర్ అభ్యర్థుల పేర్లను వెల్లడించి మొత్తం 27 మంది ఎన్నికల బరిలో ఉన్నట్లు తెలిపారు. దాసి వెంకటరావు ఆదివారం ఉదయం నామినేషన్ వేస్తారని, ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి తమ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఓటు హక్కుతో తిప్పికొట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. నగరంలో రహదారులు గోతులమయంగా మారాయని, నిత్యావసరాల ధరలు పెరగడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. గత ఎన్నికల్లో చోటుచేసుకున్న రిగ్గింగ్, అహంకార రాజకీయాలకు ఈసారి అవకాశం ఇవ్వకూడదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. వైసీపీ మేయర్ అభ్యర్థి దాసి వెంకటరావు మాట్లాడుతూ తాను భారత సైన్యంలో పనిచేసి పదవీ విరమణ చేసినట్లు తెలిపారు. సైన్యంలో అలవర్చుకున్న బాధ్యతాయుతమైన పనితీరును ప్రజాసేవలోనూ కొనసాగిస్తానన్నారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో నగర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తానని, నగరానికి తిరిగి పూర్వ వైభవం తీసుకురావడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, బీసీ జేవీసీ ఉభయ రాష్ట్రాల చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, వైసీపీ పార్లమెంట్ ఇన్‌ఛార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఏపీ గ్రీనింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ చందన నాగేశ్వర్, వైసీపీ నాయకులు పోలు విజయలక్ష్మి, మజ్జి అప్పారావు, మదీనా భాష, మార్తి లక్ష్మి, మార్గాని సురేష్ పాల్గొన్నారు





స్థానిక దానవాయిపేటలోని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి నివాసంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మాజీ ఎంపీ, సిటీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ నగర మేయర్ అభ్యర్థిగా దాసి వెంకటరావు పేరును పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ ఎంపిక చేయడం ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజులు వైఎస్సార్‌సీపీకి స్వర్ణయుగమని, పంచాయతీ ఎన్నికల్లో పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషిచేసి అనపర్తిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించామని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటికి తూట్లు పొడుస్తోందని తీవ్రంగా విమర్శించారు. పెన్షన్లు, డ్వాక్రా రుణాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి వంటి అంశాల్లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. విపరీతంగా పెరుగుతున్న నిత్యావసర ధరలతో సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని, రైతులకు ఎరువులు సైతం సక్రమంగా అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం చిన్నపొలమూరు దేవస్థానం కాలనీకి చెందిన యువజన నాయకులు మేడిశెట్టి ఉమ, చిట్టూరి వెంకటేష్, చిట్టూరి నాగరాజులకు డాక్టర్ సత్తి పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, అనపర్తి ఉప సర్పంచ్ అభ్యర్థి నల్లమిల్లి వెంకటరెడ్డి (నేషనల్), ఎన్సీఆర్ మురళి, సత్తి వెంకటరామారెడ్డి, అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ల కృష్ణారెడ్డి, అనపర్తి టౌన్ అధ్యక్షుడు నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, కొండేటి భీమేష్ లతో పాటు అనపర్తి, మహాలక్ష్మిపేట, సావరం, చిన్నపొలమూరు, దేవస్థానం కాలనీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

మండల కో ఆప్షన్ సభ్యుడిగా రబ్బాని..? త్వరలో ప్రమాణ స్వీకారం

కాట్రేనికోన, నవంబర్ 15 పల్లె వెలుగు:- విశ్వసనీయ సమాచారం ప్రకారం కాట్రేనికోన మండల ప్రజా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడిగా షేక్ అహ్మద్ వలి (రబ్బాని) ఎన్నికయ్యారు. కాట్రేనికోన ప్రాంతానికి చెందిన ఆయన మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ వీరాభిమానిగా కొనసాగుతున్నారు. తొందర్లోనే ఆయన తన నూతన పదవీ బాధ్యతలు స్వీకరించి లాంఛనంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా కో ఆప్షన్ సభ్యుడిగా ఎన్నికైన రబ్బానిని పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు ఘనంగా అభినందించారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే టీడీపీ మండల అధ్యక్షుడు చెల్లి సురేష్, ఎంపీటీసీ పీఎస్ఎన్ రాజు, టీడీపీ యూత్ అధ్యక్షుడు వంగ దుర్గబాబు తదితరులు రబ్బానిని ప్రత్యేకంగా అభినందించారు



అనపర్తిలో ఘనంగా భగవద్గీత కంఠస్థ పోటీలు.. విజేతలకు బహుమతుల ప్రదానం

అనపర్తి, నవంబర్ 15 పల్లె వెలుగు:- విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం అనపర్తి గ్రామంలోని పాతూరులో ఉన్న ఉమారామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో భగవద్గీత కంఠస్థ పోటీలను ఘనంగా నిర్వహించారు. విశ్వశాంతిని కాంక్షిస్తూ, హిందూ సనాతన ధర్మ పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా విద్యార్థుల్లో భగవద్గీత పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఈ పోటీలను ఏర్పాటు చేశారు. చిన్నారులు, పెద్దలకు వేర్వేరు కేటగిరీలుగా ఈ పోటీలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు అత్యుత్సాహంగా పాల్గొని భగవద్గీత శ్లోకాలను కంఠస్థంగా పఠించారు. ఈ పోటీలకు పరీక్షా అధికారులుగా తాడి చాముండేశ్వరి, ధవళేశ్వరానికి చెందిన కుతుకులూరు దుర్గా సంతోషి వ్యవహరించారు. పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అనపర్తి ప్రఖండ అధ్యక్షులు కాళ్లకూరి వీరయ్య శాస్త్రి, ప్రఖండ కార్యనిర్వాహక అధ్యక్షులు బాదంపూడి కామేశ్వర శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గీతా పఠనంలో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



అనపర్తి వైఎస్సార్‌సీపీ సర్పంచ్ అభ్యర్థిగా చిట్టూరి సీతారత్నం

సర్పంచ్ అభ్యర్థి ప్రకటన సభలో వైఎస్సార్‌సీపీలోకి పలువురి చేరిక

అనపర్తి, నవంబర్ 15 పల్లె వెలుగు:-అనపర్తి గ్రామ



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మహిళా విభాగం కార్యవర్గ సభ్యురాలు చిట్టూరి సీతారత్నంను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి నారాయణరెడ్డి అధికారికంగా ప్రకటించారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో నాయకులు, కార్యకర్తల సూచనల మేరకు ఆమెను అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలుపుతున్నట్లు



తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు.. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, నవంబర్ 15 పల్లె వెలుగు:- ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ



పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల అఖండ విజయానికి సహకరించిన ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో కూడా గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని సరైన అభ్యర్థిని ఎన్నుకోవాలని, తద్వారా గ్రామ ప్రగతికి సహకరించాలని ఆయన స్థానిక ప్రజలను కోరారు. కొంతమంది తాము కూటమి పార్టీల అభ్యర్థులమంటూ తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి కూటమి పార్టీలు ఉమ్మడిగా ఎటువంటి అభ్యర్థులను అధికారికంగా ప్రకటించలేదని, కొన్ని గ్రామాల్లో కేవలం తెలుగుదేశం పార్టీ తరపున మాత్రమే అభ్యర్థులను ప్రకటించామని స్పష్టం చేశారు. ముఖ్యంగా గోకవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ తరపున గాజింగం సత్తిబాబు సతీమణిని తమ పార్టీ అధికారిక అభ్యర్థిగా ప్రకటించామని గుర్తుచేశారు. అక్కడ కొందరు తామే కూటమి అభ్యర్థులం అంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు. కొన్ని గ్రామాల్లో పార్టీలోనే ఇద్దరు ముగ్గురు అభ్యర్థులు పోటీకి వస్తే, ఎవరు గెలిచినా వారిని తమ వారిగానే స్వీకరిస్తామని, గెలవని వారిని కూడా కలుపుకుని వెళ్తామన్నారు. ఎన్నికలకు ఇంకా తగినంత సమయం ఉన్నందున గ్రామాల్లో రాజీ కుదిర్చేందుకు తన వంతుగా పూర్తి ప్రయత్నం చేస్తానని ఆయన వివరించారు. గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవం అయితే ఆయా గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అదనపు నిధులు, ప్రత్యేక సహకారం అందుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. కాబట్టి ప్రతి గ్రామంలో ఎన్నికల ఏకగ్రీవం జరిగే దిశగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే బొర్రంపాలెం, జె.రాగంపేట, మల్లీశాల వంటి పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయని, మరిన్ని గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా ప్రజలు, నాయకులు చొరవ తీసుకోవాలని కోరారు. సర్పంచ్ ఎన్నికలకు పార్టీ సింబల్ లేకపోయినా, పార్టీలకు సంబంధం లేకపోయినా కూటమి పార్టీలు కలిసివస్తే గతంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల సమయంలో అనుసరించిన విధానంలోనే మండలానికి ఇద్దరు సర్పంచుల చొప్పున కలుపుకుని అభివృద్ధిలో వారిని కూడా భాగస్వాములను చేస్తామని జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా స్పష్టమైన భరోసా ఇచ్చారు

సర్పంచ్ అభ్యర్థులను ప్రకటించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, నవంబర్ 15 పల్లె వెలుగు:- సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి గ్రామాభివృద్ధికి సహకరించాలి.. స్థానిక రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జగ్గంపేట శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ నియోజకవర్గంలోని పలు గ్రామాల సర్పంచ్ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గండేపల్లి మండలం గండేపల్లి సర్పంచ్ అభ్యర్థిగా బొల్లం రెడ్డి రామకృష్ణ, మల్లేపల్లి అభ్యర్థిగా దోమ్మ శ్రీను, యల్లమిల్లి అభ్యర్థిగా పోకల వెంకట కిరణ్ కుమార్ బరిలో నిలవనున్నారు. కిర్లంపూడి మండలం బూరుగుపూడి నుంచి పాతంశెట్టి రవి, సింహాద్రిపురం నుంచి దుంగల నాగమణి అప్పారావు పోటీ చేయనున్నారు. జగ్గంపేట మండలం రామవరం సర్పంచ్ అభ్యర్థిగా మరుకుర్తి వీర గంగాధర్ పేరును ఎమ్మెల్యే ఖరారు చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, తాను ప్రకటించిన అభ్యర్థులందరినీ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని, తద్వారా గ్రామాల అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన ప్రజలకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు



ప్రారంభమైన పంచాయతీ నామినేషన్ల ఘట్టం

తాళ్లపూడి, నవంబర్ 15 పల్లె వెలుగు:-తాళ్లపూడి మండలంలో పదకొండు గ్రామ పంచాయతీలకు జరగనున్న ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఆదివారం లాంఛనంగా ప్రారంభమైంది. సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి ఆదివారం, సోమవారం, మంగళవారం నామినేషన్లు స్వీకరిస్తారని అధికారులు తెలిపారు. ఈ మేరకు మండలంలోని మలకపల్లి, వేగేశ్వరపురం, తాళ్లపూడి, గజ్జరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆర్వో కేంద్రాల ద్వారా నామినేషన్లు స్వీకరిస్తున్నారు. నామినేషన్ల తొలి రోజైన ఆదివారం మండలంలోని ఆరు గ్రామాల నుంచి సర్పంచ్ స్థానాలకు 14, వార్డు మెంబర్ స్థానాలకు 40 నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో బి. అమ్మిరాజు అధికారికంగా వెల్లడించారు. సోమ, మంగళవారాల్లో కూడా ఆర్వో కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Palleveluguneews9@gmail.com